RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :328 బుధవారం , మార్చి 25 , 2026, పేజీలు -20 వెల :5/-

## ఈవీ వాహనాల పై 20శాతం డిస్కౌంట్

## రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నా మని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాల పై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాల ని ప్రయత్నిస్తున్నామని అందుకోసం ఈ ప్రయత్నం తీసుకు వచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి - మిగతా2లో

## జీవన్ రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

### నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. - మిగతా2లో

## భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

### 27న కళ్యాణం, 28న పట్టాభిషేక మహోత్సవాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భద్రగిరిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నిమగ్నమయ్యింది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశించింది. గవర్నర్, సిఎంలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు అందచేశారు. 27న జరిగే సీతారాముల కల్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పూర్తి చేయాలని రాష్ట్ర - మిగతా2లో

## అసెంబ్లీ ముట్టడికి బిఆర్ఎస్ విద్యార్థుల యత్నం

### ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అసెంబ్లీ ఎదుట ఉద్రిక్తత నెలకొంది. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు మంగళవారం అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఎదుట ధర్నా చేపట్టారు. దీంతో అప్రమత్తం అయిన పోలీసులు బీఆర్ఎస్వీ - మిగతా2లో



## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ కు బెదిరింపు మెయిల్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలోని ప్రముఖులను హతమారు స్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశం పై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశం లోని ప్రముఖులను - మిగతా2లో



## జిహెచ్ఎంసి అభివృద్ధికి ప్రణాళికలు

### అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులకు తాము నిధులు మంజూరు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబంధించి.. సిఎం రేవత్ రెడ్డి ఓ ప్రణాళికను తీసుకున్నారని అన్నారు. అసెంబ్లీలోలో సభ్యులు అడిగిన ప్రశ్నల సందర్భంగా - మిగతా2లో

## గ్యాస్ కొరత పై నిజాలు చెప్పండి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరత పై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి - మిగతా2లో

## నగరంలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన - మిగతా12లో

## అంబేడ్కర్ ఓవర్సీస్ పథకంతో 2వేల మందికి లబ్ది

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** విదేశీ విద్య ఉపకార వేతనాల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. 2023 నుంచి - మిగతా2లో



## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసుల పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్త్రవం లోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని - మిగతా2లో

## విజయవాడ హైవేలో ఎలివేటెడ్ కారిడార్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధికా ప్రాధాన్యం ఇస్తోందని ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి - మిగతా12లో



## భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వంహించారు. ఈ వీసీకి భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన కార్యాచరణతో పని చేయాలన్నారు. ఇక నవమి రోజున 27న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రానున్నారని, అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయాభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం ఉంటుందని.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శిలాఫలం ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. ఇక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ , తదిత భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, వీవీఐపీలు, వీఐపీలతో పాటు రామయ్య దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. శిఞప3.తూణభద్రాచలంలో మిథిలా స్టేడియంలో జరుగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. 26న ఉదయం 9గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సక్రమంగా విధులునిర్వహించాలని,భక్తులకుఅసౌకర్యంకలగకుండాజాగ్రత్తలువహించాలన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పకర్‌కు బెదిరింపు మెయిల్

-మొదటిపేజీ తరువాయి

దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

## గ్యాస్ కొరత పై నిజాలు చెప్పండి

-మొదటిపేజీ తరువాయి

గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సరఫరా సంక్షోభం పై ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమ య్యాక ఎల్పీజీ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నమ్మబలుకు తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రం ఆధీనంలో పెట్రోలియం శాఖ ఉందని.. తామేమీ చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం అంటోందని కేటీఆర్ అన్నారు. ఫ్యూచర్‌లో గ్యాస్ సిలిండర్ల సైజ్ తగ్గిస్తారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయిని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఆంబోతుల కొట్లాటలో లేగలు బలైనట్లుగా సామాన్యుల పరిస్థితి ఉందని అన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. కొరత లేదని కేంద్రం, సప్లయి లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు.గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ పథకంతో 2వేల మందికి లబ్ధి

-మొదటిపేజీ తరువాయి

2023 నుంచి ఇప్పటి వరకు అంబేడ్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా సుమారు 2వేల మంది విద్యార్థులకు విదేశీ విద్య ద్వారా ఉపకార వేతనాలు చెల్లించామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. దీనికోసం ఇప్పటి వరకు రూ.607 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విదేశాల్లో చదువుకునే వారికి ఈ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని చెప్పారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ 2025 అక్టోబర్‌లో విదేశీ విద్య ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పినా ఇవ్వలేదన్నారు. విదేశాలకు వెళ్లిన విద్యార్థులు దీనికోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. అక్కడ ఫీజులు కట్టలేక.. ఇక్కడికి రాలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం దీన్ని ప్రాధాన్య అంశంగా తీసుకుని అమలు చేయాలని కోరారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విదేశీ విద్య ఉపకార వేతనాలు ఎస్సీ వర్గాలకే మేలు చేస్తాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ఎ÷-లాన్‌ను వంద శాతం అమలు చేయాలని.. దీంతో ఆయా వర్గాలకు న్యాయం జరగుతుందని చెప్పారు. ఇప్పటి వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదని.. కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. మాల, మాదిగలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పినా.. ఇప్పటి వరకు దానికి సంబంధించిన విధి విధానాలు రూపొందించలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

# ఇవి వాహనాల పై 20శాతం డిస్కౌంట్

-మొదటిపేజీ తరువాయి

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్టేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ర వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపాటంమెంట్‌లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్ట్రిక్స్,, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ర బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీకి పంపిస్తున్నాం రవాణాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్టేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

-మొదటిపేజీ తరువాయి

పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అంనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ఫ్లేక్సీని అభిమానులు తొలగించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు. రేపు 10 గంటలకు కార్యకర్తలు అందరు భేటీ అవ్వండి. గార్డెన్‌కి రండి.. రేపు భవిష్యత్తు, పయనం ఎలా ఉంటుందో తెలియదు.. కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వపక్షంతో యుద్ధం నేను చేయలేను. నేను నా నిర్ణయం రేపు ప్రకటించబోతున్న.. నా నిర్ణయం దైవ నిర్ణయంగా భావిస్తున్నా.' అని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు రేపు జీవన్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# అసెంబ్లీ ముట్టడికి బిఆర్ఎస్ విద్యార్థుల యత్నం

-మొదటిపేజీ తరువాయి

దీంతో అప్రమత్తం అయిన పోలీసులు బీఆర్ఎస్వీ కార్యకర్తలను అడ్డుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని, వాహనాల్లో నాంపల్లి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యారంగంపై సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ నాయకులు ఇవాళ అసెంబ్లీని ముట్టడించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. విద్యారంగం పై సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా గోస పుచ్చుకుంటుందని కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విడతల వారీగా బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీ ముట్టడికి వస్తుండటంతో వారిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలోకి దిగారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ఇవాళ బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీని ముట్టడించారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు మాట్లాడుతూ.. ఉద్యమాలను అణిచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదని అన్నారు. ఇది రాజ్యాంగ హక్కులను హరించడమే అని స్పష్టం చేశారు. ఇవాళ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు. గురుకులాలను పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వ బడులను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలన్న సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. విద్యారంగంపై సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా గోస పుచ్చుకుంటుందని కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.

## జిహెచ్ఎంసి అభివృద్ధికి ప్రణాళికలు

-మొదటిపేజీ తరువాయి

జిహెచ్ఎంసి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు నిధులు మంజూరు చేశామని, రూ. 122 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఎమ్మెల్యేలు చెప్పారని తెలియజేశారు. 2016 లో ఎస్ఆర్ డిపిని తీసుకువచ్చారని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.జవహర్ నగర్ ప్రాంతం తన గుండెకాయ అని మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ చెత్త అంత అక్కడే వేస్తున్నారని అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ఆయన ప్రస్తావించారు. ఇన్ చార్జి మంత్రి శ్రీధర్ బాబు అంటే తనకు చాలా అభిమానం అని తెలియజేశారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హయాంలో ఏర్పాటు చేశారని, మేడ్చల్ నియోజకవర్గాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. జవహర్ నగర్ చెత్తతో రెండున్నర లక్షల మంది అవస్థలు పడుతున్నారని, వాసన భరించలేకపోతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచానా అని అనిపిస్తుందని, తనపై కుట్ర పన్నుతున్నారని మల్లారెడ్డి ధ్వజమెత్తారు. మేడ్చల్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని అన్నారు. మేడ్చల్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకొచ్చారు. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోరీలు, కరెంటు స్తంభాలు లేవు. జవహర్‌నగర్‌లో చెత్త కొండ పేరుకుపోతోంది. వాతావరణ కాలుష్యంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీధరన్నా మీకు దండం పెడతా. మాపై పగపట్టకండి. దయచేసి మేడ్చల్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించండి' అని మల్లారెడ్డి కోరారు. అలాగే గత పదేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు లేవని వ్యాఖ్యానించారు. దీనిపై శ్రీధర్ బాబు స్పందించారు. నిజాలు చెప్పినందుకు మల్లారెడ్డిని అభినందించారు. గత పదేళ్లగా అభివృద్ధి జరగలేదని తాము అంటున్నామని అన్నారు. ఇదిలావుంటే రేవంత్ రెడ్డిని సీఎంని చేసింది తానేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ తప్ప మరెవరూ పవర్‌ఫుల్ నాయకుడు లేరని రెడ్డి సంఘం సమావేశంలో తానే చెప్పానని గుర్తుచేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఎవరు అవునన్నా, కాదన్నా తాను, రేవంత్ అన్నదమ్ములమేనని చెప్పారు.

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

-మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగళశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 24 ( తెలంగాణ పత్రిక )

న్యాయవాదుల రక్షణ కోసం ఏర్పాటుచేసిన న్యాయవాదుల రక్షణ బిల్లు ను తెలంగాణ ప్రభుత్వ మంత్రి వర్గం ఆమోదించి అసెంబ్లీ లో బిల్ పాస్ చేయడం పట్ల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు స్థానిక కోర్టు ముందు రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గతంలో హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు నాగమణి వామన్ రావు లను అతి దారుణంగా హత్య చేయడం, ఇతర న్యాయవాదులపై దాడులు చేసి హత్య చేయడం వంటి సంఘటనలతో న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలపై ఇటీవల పలు బార్ అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించుకొని న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును మంత్రి మండలి ఆమోదించడం అసెంబ్లీ లో బిల్లు పాస్ చేయడం శుభ పరిణామన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గ సహచరులకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, ఆలూరి శ్రీనివాసరావు, భూసారపు బాలకిషన్



ప్రసాద్, పడాల శ్రీరాములు, వోడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, కోడం అజయ్, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, అంబాల రాజు, వడ్లకొండ రవికిరణ్, మాడూరి పృథ్వీ, బొబ్బిలి శ్యాం, వేముల స్నేహ, రుద్రారపు శ్యాం సుందర్ , మందల రమేష్, అడ్వకేట్ క్లర్క్ లు అశోక్, గండి శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతిని సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటిద్దాం





-ఎ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం

నర్సంపేట మార్చి 24 తెలంగాణ పత్రిక

ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తిమ్మంపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం పాల్గొని ఈ క్రింది విధంగా మాట్లాడినారు. భారతదేశాన్ని 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ సామ్రాజ్యవాదం పరిపాలించింది. దేశంలోని సమస్త సంపాదనను దోచుకెళ్ళింది. భారత ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పిచేస్తూ, అమానుషమైన నిర్బంధ కాండను ప్రయోగించింది. తాము చెప్పిన పంట పండించలేదని వేలాది మంది రైతులను ఉరితీసింది. తాము తయారుచేసిన బట్టలకు, వ్యాపార నిమిత్తం వేలాదిమంది చేనేత కార్మికుల బ్రోటనవేళ్ళను తెగ్గొట్టింది. బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా రైతాంగం, కార్మికులు, ఆదివాసులు, విద్యార్థి యువజనులు మహిళలు మాత్రమే పోరాటాలను సాగించారు. వారిలో అగ్రగన్యుడైన భగత్ సింగ్ అతని సహచరులైన రాజ్గురు సుఖదేవులను మార్చి 23-1931న ఉరిశిక్ష పేరుతో బ్రిటిష్ సామ్రాజ్యవాదం హతమార్చింది. నాటినుండి భగత్ సింగ్ యువతకు సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్య స్ఫూర్తిగా నిలుస్తున్నాడన్నారు. భారత పాలకులు గత 78 సంవత్సరాలుగా అమలు చేస్తూ వస్తున్న సామ్రాజ్యవాద బడా సంపన్న వర్గాల అనుకూల విధానాల వల్ల వ్యవసాయ పారిశ్రామిక రంగాలు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయాయి. గ్రామీణ పట్టణ నగర ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. గత 35 సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉత్పత్తి రంగాల్లో కాకుండా సేవారంగంలో కల్పించబడుతున్నాయి. ఇంజనీర్లు డాక్టర్లు సాఫ్ట్వేర్ ఇతర ఉద్యోగులు దేశానికి ఎంతమంది కావాలో ప్రభుత్వాల వద్ద నిర్దిష్ట ప్రణాళిక లేదు. సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు కావలసిన అత్యంత కారు చౌక కూలీలను తయారు చేసే విద్య ఉపాధి విధానాలను అమలు చేస్తూ వస్తున్నారు. యువతరం శక్తినంత ఉత్పత్తి రంగాల్లో కాకుండా సేవా రంగాలకు మళ్లించి సామ్రాజ్యవాదులు భారత బడా పారిశ్రామికవేత్తలు లక్షల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్నారు. యువతను నిరుద్యోగ సమస్య మూలాలను గ్రహించనీయకుండా పక్కదారి పట్టిస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కొంత మేరకు కల్పిస్తూ వచ్చిన ఉద్యోగాలు 1990 తర్వాత భారత పాలకులు అమలు చేసిన ఘాటు ఒప్పందాలు నూతన ఆర్థిక సరళీకృత (సారలీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ) విధానాలు దేశంలో ఉద్యోగ ఉ పాధి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీశాయి. సంక్షేమ రంగాల బాధ్యతనుండి ప్రభుత్వాలు వైదొలగాలని, కొత్తగా ఉద్యోగాలు భర్తీ చేయరాదని, ప్రజల నుండి ఒత్తిడి వస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో భర్తీ చేయాలని ప్రపంచ బ్యాంక్ షరతులు విధించింది. ఈ షరతుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో సుమారుగా కోటికి పైగా రాష్ట్రంలో 5 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం లేదు. ప్రజా పోరాటాలు ముందుకు వచ్చినప్పుడో లేదా ఎన్నికలు వచ్చినప్పుడో అరకొరగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారన్నారు. గత 78 సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాద దోపిడీకి అనువైన విధానాలను పాలకులు అమలు చేస్తుండటం వలన విత్తనాలు ఎరువులు పురుగుమందుల్లో బహుళ జాతి కంపెనీల దోపిడీ తీవ్రతరమైంది. అంతేగాక పాలకులు రైతాంగానికి ఇచ్చే సబ్సిడీలను కూడా ఎత్తివేయడంతో వ్యవసాయం గిట్టుబాటు గాక అప్పుల పాలై లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో రైతాంగ ఆత్మహత్యలను మనం చూస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో యంత్రాలు పెరగడంతో ఉన్న కొద్దిపాటి ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో పట్టణాలకు నగరాలకు వలసలు వెళ్లి కడు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. దేశంలో ఎంత స్థాయిలో వలసలు ఉన్నాయో వారి జీవితాల్లో ఎంతటి విషాదం ఉందో కరోనా కళ్ళకి కట్టినట్టు చూపించింది. ఉపాధి కోసం కుటుంబాలను గ్రామాలను దేశం విడిచి గల్ఫ్ తదితర దేశాలకు వలసలు వెళ్లి ఏ విధమైన హక్కులు లేక వెట్టిచాకిరి చేస్తున్న భారత యువత దీన స్థితిని మనం చూస్తూనే ఉన్నామన్నారు. అలాగే గడచిన 35 ఏళ్లలో దేశంలో సుమారుగా నాలుగు లక్షల పైగా పరిశ్రమలు మూతపడ్డాయి లాభాల్లో నడుస్తున్న । ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఉద్దేశపూర్వకంగా నష్టాలపాలు చేసి కార్పొరేట్ శక్తులకు విదేశీ కంపెనీలకు భారత పాలకులు కారు చౌకగా కట్టబెడుతున్నారు. దీనికి తాజాగా మంచి ఉదాహరణ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దీంతో పట్టణాలు నగరాల్లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు బాగా తగ్గిపోయాయి. ఓలా, జొమాటో, రాపిడో లాంటి సంస్థలు మన యువశక్తిని లాభాల రూపంలో పిండుకుంటున్నాయి. వివిధ ప్రైవేట్ ఏజెన్సీలు యువతను సెక్యూరిటీ గార్డులుగా కూలీలుగాసరఫరా చేస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాయి. నగరాల్లో మొబైల్ టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బజ్జీలు, పకోడీ బండ్లు పెట్టుకుని లక్షలాది మంది తమ జీవితాలను వెల్లదిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ రిజర్వేషన్లను ప్రశ్నార్థకంగా మార్చివేశారన్నారు. 20 సంవత్సరాల క్రితం ఐటీరంగమే భవిష్యత్తులో ఉద్యోగాలు కల్పిస్తుందని పాలకులు గొప్పలు చెప్పేవారు అయితే ఐటీ రంగా సంస్థలు ఏం చేశాయి భారతదేశం లాంటి వెనుకబడిన దేశాల యువత యొక్క శ్రమను కారు చౌకగా కొల్లగొట్టి లక్షల కోట్ల రూపాయల లాభాలను గడించాయి. మరింతగా లాభాలను దండుకోవడానికి లక్షల సంఖ్యలో ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ విప్రో లాంటి సంస్థలు కూడా వేల సంఖ్యలో ఉద్యోగాలను తొలగించాయి. ఉన్న వారిపై అధిక భారాన్ని మోపుతూ రోజుకు 12 గంటల నుండి 14 గంటల వరకు పని చేయించుకుంటున్నారు. ఈ సంస్థలో ఎప్పుడు ఉ ద్యోగం ఉంటుందో ఎప్పుడు ఊడిపోతుందో తెలియక యువత మానసికంగా కృంగిపోతున్నారు. ఉత్పత్తితో సంబంధంలేని రంగాల్లో ఉపాధి అవకాశాలు జీవన భద్రతను ఇవ్వలేమని దేశాభివృద్ధికి ఉపయోగపడని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చుఅన్నారు. భారతదేశంలో నిరుద్యోగం పెరగడానికి కారణం జనాభా ఇబ్బడి ముబ్బడిగా పెరగడమే కారణంగా భారత పాలకులు వారి అనుకూల మేధావులు పదేపదే మాట్లాడుతున్నారు. భారతదేశంలో విశాలమైన భూములు అడవులు నదులు అపారమైన కనీసంపద 150 కోట్లకు పైగా జనాభాకు సరిపడ మానవ వనరులు మనకు ఉన్నాయి. ఈ సహజ సంపదను సామ్రాజ్యవాదులకు దేశంలోని సంపన్న వర్గాలకు భారత పాలకులు దోచిపెడుతున్నారు తప్పితే, దేశంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు పాలకులు సిద్ధపడటం లేదు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే ప్రధాన ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందాలని సామాజిక ఆర్థికవేత్తలు చెబుతున్నారన్నారు.మనదేశంలో ప్రధాన ఉత్పత్తి రంగాలైన వ్యవసాయ పారిశ్రామిక రంగాలు పాలకుల విధానాల వల్ల తీవ్రమైన సంక్షోభంలో కోరుకుపోయాయి. ఇప్పటికైనా పాలకులు వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో సామ్రాజ్యవాదుల దోపిడీని జోక్యాన్ని అరికట్టి కొంతమంది వ్యక్తుల కార్పొరేట్ సంస్థల ప్రభుత్వం చేతుల్లో బంధీగా ఉన్న లక్షలాది ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచి నదులు కాలువలపై చిన్నచిన్న ఆనకట్టలు కట్టి సాగునీరు అందించి రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలి. మూసేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన జూట్ స్పిన్నింగ్ పంచదార తదితర పరిశ్రమలను తెరవాలి. కొత్తవి ఏర్పాటు చేయాలి. మిగిలిన అన్ని రకాల పరిశ్రమలను పునరుద్ధరించాలి అప్పుడే నిరుద్యోగ సమస్యకు శాస్త్రీయమైన పరిష్కారం లభిస్తుంది. ఆ వైపుగా పాలకుల విధానాలు చేపట్టాలని దేశంలోని యువత పోరాడాలన్నారు. 78 సంవత్సరాల క్రితం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఒక్కరే దేశాన్ని దోచుకుంటే నేడు వేల సంఖ్యలో విదేశీ బహుళ జాతి సంస్థలు భారతదేశ నవనాడులను పీల్చి పిప్పి చేస్తున్నాయి. పాలకులు అమలు చేస్తున్న సామ్రాజ్యవాద బడా సంపన్న వర్గాల అనుకూల విధానాల మూలంగా రైతాంగ ఆత్మహత్యలు కార్మికుల ఆకలి చావులు నిరుద్యోగం వలసలు తీవ్రంగా పెరిగాయి. ఇవేవీ యువతకు పట్టకుండా ఉండడం కోసం కొత్త కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి దించి వాటి కోసం వెంపర్లాడే వాళ్ళుగా వాటిని పొందడం కోసం చైన్ స్నాచర్స్ అంతకుల్లా మారే విధంగా వస్తు వినిమయ సంస్కృతిని పెద్ద ఎత్తున వ్యాప్తి చేస్తున్నారు. మతం పేరిట పండుగల పేరిట మతమూఢ్యాన్ని యువతలో వ్యాప్తి చేస్తున్నారు. మద్యం మత్తు పదార్థాలను కుమ్మరిస్తూ యువతను మత్తులో ఉంచుతున్నారు. వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు స్మార్ట్ ఫోన్ల ద్వారా యువతను బానిసలుగా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కులం పేరుతో యువతను రెచ్చగొడుతూ ఎన్నికలు వచ్చినప్పుడు తమ వెంట తిప్పుకుంటూ పాలక పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నాయి. ఈ మాయల నుండి యువత బయటపడి తన చుట్టూ జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు దోపిడీని ప్రశ్నించే విధంగా తమ గ్రామాలను ప్రజల రక్షణకు యువత నడుము కట్టాల్సిన అవసరం ఉంది. అలాగే అమెరికా సామ్రాజ్యవాదం ఇజ్రాయిల్ మద్దతుతో పాలస్తీనాపై ఇరాన్ పై కొనసాగిస్తున్న యుధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఈ దోపిడీ వ్యవస్థ మార్పు కోసం నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం పోరాడుతున్న శక్తుల తోటి యువత విద్యార్థులు భుజం భుజం కలిపి నడవడమే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితర విద్యార్థి, యువజన అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా గ్రామ నాయకులు భూమా అశోక్, కోనూరు సతీష్ కుమార్ పిల్లల చిరంజీవి నల్లగొండ రాజ్ కుమార్ శివరాత్రి కుమారస్వామి ఏలకంటి కుమారస్వామి పి వై ఎల్ నాయకులు శ్రీరాముల ప్రశాంత్ ఉండ్రాతి నరేష్ ప్రమోద్ దండు శ్రీనివాస్ భూమ శ్రీకాంత్ నాగరాజు జి నిరంజన్ ఎద్దు రజిని ప్రశాంత్ బయ్య సుమన్ కృష్ణమూర్తి శ్రీకాంత్ గోపి దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## బోయినపల్లి మండలం కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం

-టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలి
-కలెక్టర్ గరిమ అగ్రవాల్
-పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక

టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు.కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా లో కబ్రస్తాన్ స్మశానవాటికలు లో అక్రమ దందాను అరికట్టాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ కి వినతి పత్రం సమర్పించిన ma అజీజ్



తెలంగాణ పత్రిక సూర్యాపేట మార్చి 24

సూర్యాపేట పట్టణం నడిబొడ్డు గ్రంథాలయం వెనుక ముస్లింలకు స్మశాన వాటిక సర్వేనెంబర్ 368 విస్తీర్ణం 3 ఎకరాల 4 గంటల భూమి మరియు సర్వేనెంబర్ 371 విస్తీర్ణం 2 ఎకరాల 3 గుంటల భూమి కలదు వక్ఫ్ బోర్డ్ గెజిట్ నందు నమోదు కలదు ఈ స్మశాన వాటికలు సూర్యాపేట ముస్లింల ఆస్తిగా పరుగనించబడినది కానీ కొంతమంది వ్యక్తులు ముస్లిం స్మశాన వాటిక కమిటీగా ఏర్పడి చనిపోయిన వ్యక్తుల నుండి అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేస్తూ రసీదులు లేకుండా రసీదులు ఇచ్చిన వాటిపై రూపాయలు వేయకుండా మరియు వక్ఫ్ బోర్డ్ వారి నుండి జీతాలను తీసుకుంటూ వాటికి ఎలాంటి లెక్కలు లేకుండా పేద ముస్లింలను దోపిడి గురి చేస్తూ కొన్ని సంవత్సరాల పాటు ఒకే వ్యక్తి ఉంటూ అక్రమాలకు పాల్పడుతున్నాడని తక్షణమే నూతన కమిటీ వేసి అతని అక్రమార్చనను అరికట్టి పూర్తి దర్యాప్తు చేసి పేద ముస్లింలకు న్యాయం చేయగలరని ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి గ్రీవెన్స్ లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# పోగొట్టుకున్న మొబైల్ రికవరీ బాధితుడికి అప్పగింత



మంగపేట మార్చి24 (తెలంగాణ పత్రిక)

మండలం పోలీస్ స్టేషన్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెలికితీసే క్రమంలో మంగపేట పోలీసులు మరో విజయాన్ని సాధించారు. ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మంగపేట ఎస్సై టి.వి.ఆర్. సూరి ఆధ్వర్యంలో సిబ్బంది ఒక విలువైన మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి మంగళవారం నాడు బాధితుడికి అందజేశారు. ఘటన వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన నరసింగుల అనిల్ (తండ్రి: లింగయ్య) గత జనవరి 20, 2026న తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. బాధితుడు మంగపేట పోలీసులను ఆశ్రయించగా, ఎస్సై టీవీఆర్ సూరి సూచనల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**రికవరీ ప్రక్రియ:**

స్టేషన్ లోని సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ ఎన్. సురేష్ (పి సి 205) కేంద్ర ప్రభుత్వ సి ఈ ఐ ఆర్ సెంట్రల్ ఈక్వయిమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో మొబైల్ ఐఎంఈఐ (ఐ యం ఈ ఐ ) నంబర్‌ను బ్లాక్ చేసి నిఘా ఉంచారు. సాంకేతిక ఆధారాల సాయంతో ఫోన్ ఉన్న చోటును గుర్తించి, దానిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను మార్చి 24న పోలీస్ స్టేషన్‌లో బాధితుడు అనిల్‌కు పోలీసులు అధికారికంగా అప్పగించారు.ఎస్సై సూచనలు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటే కంగారు పడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. అలాగే స్వయంగా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సి ఈ ఐ ఆర్. గవర్నమెంట్. ఇన్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ఫోన్ దుర్వినియోగం కాకుండా అడ్డుకోవచ్చని మరియు రికవరీ సులభమవుతుందని తెలిపారు. కృషి చేసిన ఎన్. సురేష్ (పి సి 205) మరియు ఇతర సిబ్బందిని ఎస్సై అభినందించారు. తన ఫోన్‌ను వెతికి ఇచ్చినందుకు బాధితుడు అనిల్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగి ఉన్న డీసీఎం ను ఢీ కొట్టిన బైకు.వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 24,తెలంగాణ పత్రిక.



ఆగి ఉన్నట్టు డీసీఎంను కెటీఎం బైకు వెనకాల నుండి ఢీకొనడంతో బైకు నడిపిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నాడు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని నల్లకుంట విద్యానగర్ పద్మ కాలనీకి చెందిన తరుణ్ కుమార్ శంషాబాద్ నుండి షాద్నగర్ వెళుతుండగా పెద్ద షాపూర్ సర్వీస్ రోడ్డులో ఆగి ఉన్న డీసీఎంను వెనకాల నుండి ఢీకొనడంతో బైకు నడిపిన తరుణ్ కుమార్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా కుటుంబికులు అక్కడికి చేరుకొని తరుణ్ కుమార్ మృతికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల మీద ఎలాంటి వాహనాలు పార్క్ చేయకూడదు అని తెలిసి కూడా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వ్యవహరించి డీసీఎం ను పార్క్ చేసిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

## శానిటేషన్ వాహనాలపై చైర్‌పర్సన్ ఆగ్రహం

జగిత్యాల ప్రతినిధి, మార్చి 24, (తెలంగాణ పత్రిక ):



జగిత్యాల కొత్త బస్టాండ్ వాటర్ ట్యాంక్ సమీపంలో శానిటేషన్ వాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలను మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పరిశీలించారు. తరచుగా వాహనాలు మరమ్మతులకు గురవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సకాలంలో ఆయిల్ చేంజ్‌తో పాటు మెయింటెనెన్స్ చేయాలని ఆదేశించారు. పట్టణ శానిటేషన్‌లో వాహనాల ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, 100% ఇంటింటి చెత్త సేకరణ చేయాలని సూచించారు. రిపేర్‌లో ఉన్న వాహనాలను త్వరగా సిద్ధం చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇంజనీరింగ్ అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక





సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ తో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా బాధితులతో కలిసి సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని , అధిక వడ్డీ వస్తుందని కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందపోయారన్నారు 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడటంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు , షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన అదే విధంగా 10 వేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారందరికీ అన్యాయం చేస్తుందని డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని లేకుంటే రాబోయే రోజుల్లో సహారా బాధితులందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల , కోడం రమణ సిపిఎం నాయకులు ఆడెపు రజిత , సందుపట్ల పోచమల్లు , గోవర్ధన్ సహారా బాధితులు బొడ్డు వీరేశం , నందం , లక్ష్మీపతి , నరేష్ , సదానందం , కవిత , సుజాత , లక్ష్మి , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, మార్చి 24, (తెలంగాణ పత్రిక ):





క్షయవ్యాధి నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ నుంచి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షయవ్యాధి నియంత్రణకు ముందస్తు నిర్ధారణ అత్యంత ముఖ్యమని తెలిపారు. జిల్లాలో 75 గ్రామాలను హైరిస్క్ ప్రాంతాలుగా గుర్తించి, 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు, మొబైల్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. జిల్లా క్షయ నివారణాధికారి డా. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్షయవ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు, మందులు అందిస్తున్నదని, చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తిగా కొనసాగించాలని అన్నారు. ర్యాలీలో "క్షయవ్యాధి నివారణ మనందరి బాధ్యత", "లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోండి" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. జి. సుజాత, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముధోల్ లో చలివేంద్రం ప్రారంభం




ముధోల్:24మార్చ్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సర్పంచ్ షబానా-ఎజాజోద్దిన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు, గ్రామస్తులకు వేసవి కాలాదృశ్య తాగునీరు అందించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పక్షుల కోసం తాగునీటి,ఆహార తొట్టెలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరి లావణ్య - సాయినాథ్, ఈవో అన్వర్ అలీ, వార్డు సభ్యులు అబ్దుల్ ఖలీక్, నర్మద గంగాధర్, రేణుక సాయినాథ్,నాయకులు షకీల్,అనీష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



ఇల్లంతకుంట మార్చి 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన చల్లూరి బాలవ్వ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, ఆమె కుటుంబ సభ్యులను మండల గౌడ సంఘ సభ్యులు మంగళవారం పరామర్శించారు.జవహర్‌పేట గ్రామానికి చెందిన ముత్యం బాలాగౌడ్, మృతురాలి కుటుంబ సభ్యుడు చల్లూరి భానుగౌడ్‌కు రూ.5 వేల నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాలవ్వ మృతి బాధాకరమని పేర్కొంటూ, కుటుంబానికి ఇది తీరని లోటని అన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్ గౌడ్, సాయగౌడ్, భాస్కర్ గౌడ్, రాజయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, ముంజ భాస్కర్ గౌడ్, అనిల్ గౌడ్, అంజయ్య గౌడ్, ప్రదీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సాయి గౌడ్, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 24 :





ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృత నిశ్చయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోవిందరావుపేట్ లో జరుగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని భాగంగా, స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలు స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని, ఈ క్యాంపు లలో గర్భిణీ స్త్రీలు, శిశువులు, కిషోర బాలికలు వృద్ధుల ఎక్కువ సంఖ్యలో వచ్చి వైద్య సేవల పొందాలని పిలుపునిచ్చారు. వైద్య సేవల కొరకై వచ్చిన రోగులను, వారికి అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి రోగులు అందుతున్న వైద్య సేవ పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆయుష్ వైద్య సేవలు కూడా కావాలని కలెక్టర్ ను కోరారు. కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించి ప్రతిరోజు రోగులకు ఎటువంటి రక్త పరీక్షలు చేస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ ను, మందుల గదిని పరిశీలించి అన్ని రకాల మందులను సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ఓపి సేవల రోగుల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ డాక్టర్ అనూష పి హెచ్ ఎన్ లక్ష్మి శ్యామల జంపయ్య నీరజ శివాని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 24:

క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ -క్షయ వ్యాధి దినోత్సవం, 'క్షయ వ్యాధి -ముక్తుభారత్ రెండవ విడత ' ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం సమావేశం డి ఎం హెచ్ ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవును-టిబినీ మనం అందరం అంతం' చేయవచ్చు అనే ఈ సంవత్సర- అనే నినాదంతో "ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ, వ్యాధి అరికట్టే చర్యలు, వ్యాధి చికిత్స పట్ల విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులును ఆదేశించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ విధిగా ముందుకు వచ్చి, క్షయ వ్యాధి






నిర్మూల న కార్యక్రమంలో పాలుపంచుకున్నప్పుడే క్షయ రహిత జిల్లాగా ములుగు మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, టీబి వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల వస్తుందని, టిబి వ్యాధి గ్రస్తుల నుండి వారు మాట్లాడినప్పుడు లేదా దగ్గినప్పుడు తుంపర్లు గాలి ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈరోజు నుండి టీబి ముక్తు భారత్ కార్యక్రమ రెండవ విడత వందరోజుల కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన 20 గ్రామాలలో మొబైల్ ఎక్రే మిషన్ ద్వారా అందరికీ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, దానితోపాటు అసంక్రమిక వ్యాధులైన మధుమేహము రక్తపోటు హిమోగ్లోబిన్ పరీక్షలు కూడా చేస్తామని, నిర్ధారణ అయినా రోగులకు వెంటనే టీబి చికిత్సను మొదలు పెడతామని, దీని ద్వారా టీబి వ్యాప్తి అరికట్టవచ్చునని వివరించారు. రెండు వారాల నుండి జ్వరము దగ్గు బరువు తగ్గడం ఇలాంటి వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో "తెమడ ను సి బి నాట్ "పరీక్షలు నిర్వహిస్తామని దీని ద్వారా వ్యాధి నిర్ధారణ అవుతుందని , జి.జి.హెచ్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ అనీష్ మాస్ మీడియా అధికారి సంపత్ ప్రోగ్రామ్స్ డిపిహెచ్ఎం శకుంతల మానిటరింగ్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు సూపర్వైజర్స్ నిర్మల మేరీ దేవమ్మ జిల్లాటీబి ప్రోగ్రాం సిబ్బంది రమేష్ రాజు చందు ఆరోగ్య కార్యకర్తలు ఉమా, భాస్కర్ రాజన్న రవి హరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





-ధాన్యం స్టోర్ (నిల్వ) చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలి.

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి24 ( తెలంగాణ పత్రిక )

ధాన్యం స్టోర్(నిల్వ) చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో పర్యటించారు. పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ ఆయుర్వేద హోమియో యునాని వైద్య కళాశాల, రాఘవపూర్ లోని జిఎంఆర్ వేర్ హౌసింగ్ గోదాములను, శాంతి నగర్ లోని వేర్ హౌసింగ్ గోదాములను అదనపు కలెక్టర్ వేణు తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే యాసంగి సీజన్ నందు ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తుగానే ఎస్.డబ్ల్యూ.ఎస్ పరిధిలో ఉన్న గోదాములలో ఖాళీ స్థలం ధాన్యం స్టోర్(నిల్వ) చేసుకునేందుకు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గోదాములలో ఉన్న బియ్యం త్వరగా లిఫ్ట్ చేసి ధాన్యం స్టోర్ చేసుకునేందుకు వీలుగా స్థలం కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆయుష్ ఆసుపత్రి నందు వస్తున్న రోగుల వివరాలు, అందుబాటులో ఉన్న మందులు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రికి అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయూష్ ఆసుపత్రి



రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్. డా.శ్రీధర్,డా. మారుతి ,డి.సి.ఎస్.ఓ.శ్రీనాథ్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుపాశంగా మారిన దేశాయిపల్లి కెనాల్ బ్రిడ్జి

# బయటకు వచ్చిన ఇనుప రాడ్లతో వాహనదారుల ప్రాణాలకు ముప్పు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని దేశాయిపల్లి కెనాల్ బ్రిడ్జిపై ప్రయాణం ఇప్పుడు నరకప్రాయంగా మారింది. కోదురుపాక నుండి బోయినిపల్లి మీదుగా గంగాధర వరకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఈ బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమై, ప్రయాణికుల పాలిట శాపంగా మారింది.నిత్యం ఈ రోడ్డు వెంబడి ఎందరో అధికారులు వెళుతుంటారు. అయినా ఎవరికి కూడా ప్రయాణికుల ఇబ్బందులు కనబటం లేదా అని ప్రయాణికుల అంటున్నారు.




**ప్రమాదకరంగా మారిన ఇనుప సలాకలు**

బ్రిడ్జిపై రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడటంతో, లోపల ఉన్న ఇనుప రాడ్లు (స్టీల్ సలాకలు) బయటకు వచ్చి ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ దారిలో, వాహనాల టైర్లు ఆ రాడ్లకు తగిలి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు వణికిపోతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**హెచ్చరిక బోర్డులు కూడా లేవు**

ఇంతటి ప్రమాదకర స్థితిలో ఉన్నా, అక్కడ కనీసం 'హెచ్చరిక బోర్డులు' కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. వేగంగా వచ్చే వాహనాలు ఈ గుంతల్లో పడితే ప్రాణాపాయం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులకు విన్నపం**

ఎలాంటి పెను ప్రమాదం జరగకముందే సంబంధిత రోడ్డు భవనాల శాఖ (ఆర్ఢబి) అధికారులు మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జిపై గుంతలను పూడ్చి, రాడ్లు బయటకు రాకుండా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయొద్దు ఎస్సై అంజిరెడ్డి




కోదాడ, మార్చి 24 తెలంగాణ పత్రిక:

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో ప్రజల వాహనదారుల సౌకర్యార్థం కోదాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆపరేషన్ రోప్ కార్యక్రమం చేపట్టడం జరిగినదని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో రోడ్డుపై ట్రాఫిక్ కు విరుద్ధంగా చిరు వ్యాపారులు ఇష్ట రీతిలో రోడ్డుపై తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారం చేస్తున్నటువంటి వారిని మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ప్రమాదాలు జరగకుండా చేయడం ఆక్రమణలు అనధికారిక పార్కింగ్ తొలగించడం వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు సహకరించాలని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై అంజి రెడ్డి కోరారు.

# పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు.





పెద్దపల్లి, ప్రతినిధి మార్చి24 ( తెలంగాణ పత్రిక )

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలో పర్యటించారు. పాలకుర్తి మండలం లోని తహసిల్దార్ కార్యాలయం, కన్నాల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, కన్నాల అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,తహసిల్దార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ లో వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత సామాగ్రిని పూర్తిస్థాయిలో విక్రయించాలన్నారు.కన్నాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ప్రాథమిక విద్య ప్రమాణాలు అదే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం పాలకుర్తి మండలం లోని నక్కి రెడ్డి పల్లి(కన్నాల) అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదల పై శ్రద్ధ పెట్టాలని, నిబంధనల ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పర్యటనలో తహసిల్దార్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన



జగిత్యాలప్రతినిధి, మార్చి 24, (తెలంగాణ పత్రిక ):
రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ప్లాస్టిక్ నిషేధంపై మహిళా సంఘాల నిర్ణయాన్ని అభినందిస్తూ, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఏటీసీ కేంద్రంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చీర్లవంచలో ఘనంగా ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం: 221 మందికి పరీక్షలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక
'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చీర్లవంచ సర్పంచ్ కిరణ్మయి మరియు ఉప సర్పంచ్ మచ్చ శేఖర్ రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరణ్య పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో స్త్రీల ప్రత్యేక వైద్యంతో పాటు నేత్ర, దంత, ఎముకల వ్యాధులు మరియు జనరల్ ఫిజీషియన్ సేవలు అందించారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక అవగాహన కల్పించి, అవసరమైన వారికి చికిత్స అందించారు. ఈ శిబిరంలో మొత్తం 221 మంది రోగులను పరీక్షించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, హెల్త్ సూపర్వైజర్ రాజు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బద్దెనపల్లిలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం: భూగర్భ జలాల సంరక్షణపై భారీ అవగాహన కార్యక్రమం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక
ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగల్లపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదల మరియు సమర్థ నిర్వహణపై అవగాహన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని బస్టాండ్ నుండి రైతు వేదిక వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. నీటి పొదుపుపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూగర్భ జల అధికారి ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. భూగర్భ జలాల ప్రాధాన్యతను వివరిస్తూ, తగ్గిపోతున్న నీటి మట్టాలను ఎలా కాపాడుకోవాలి, వర్షపు నీటిని ఎలా భూమిలోకి పంపాలి అనే అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల అధికారి శ్రీ జి. నాగరాజు, అసిస్టెంట్ హైడ్రోజియోలాజిస్ట్ శ్రీ ఇ. రవీందర్, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ శ్రీ ఎం. ప్రవీణ్ కుమార్ గారితో పాటు వివిధ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి





-అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
-సమన్వయంతో విజయవంతం చేయాలి
-కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక
మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చేనెల (ఏప్రిల్) 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించ నుండగా, ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ భారత దేశ నిర్మాణంలో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వైద్యాధికారి వైద్యులు, సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా వైద్యాధికారి రజిత, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు సంరక్షణ కేంద్రం పని తీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





-ఎం.సి.హెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు.
-ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
-రోగులకు, సహాయకులకు అవసరమైన మేర సీటింగ్ ఏర్పాట్లు
-ఆసుపత్రి వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి24 ( తెలంగాణ పత్రిక )
గర్భిణీ మహిళలకు ఎం.సి.హెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రసవానికి దగ్గర్లో ఉన్న గర్భిణుల వివరాలు తప్పనిసరిగా మన ఈ.డి.బీ రిజిస్టర్ లో నమోదు కావాలని కలెక్టర్ తెలిపారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలను ఆసుపత్రికి తీసుకొని వచ్చి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 182 ప్రసవాలు ఎం.సి.హెచ్ లో జరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు మరింత పెరగాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు అందించే సమాచారం సూపర్వైజర్లు క్రాస్ చెక్ చేయాలన్నారు. 102 అమ్మ ఒడి సేవలు మరింత మెరుగ్గా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రసవం తర్వాత కూడా తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలింతలకు, శిశువులకు రెగ్యులర్ టీకాలు వేయాలని కలెక్టర్ సూచించారు. మంథని ఎం.సి.హెచ్ గతంతో పోలిస్తే మెరుగ్గా పని చేస్తుందని, మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వైద్యులు ఓపి సేవలు టోకేన్ ప్రకారం అందించాలని అన్నారు. ఓపి తర్వాత మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 వరకు డ్యూటీ డాక్టర్ తప్పనిసరిగా ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో అడ్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు అవసరమైన సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్యూరిటీ, నర్సింగ్ స్టాఫ్ రోగులతో ప్రవర్తించే తీరు మెరుగుపడాలని అన్నారు. టాయిలెట్స్ రెగ్యులర్ గా క్లీన్ చేస్తూ శుభ్రంగా ఉంచాలని, నిబంధనల మేరకు ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## తగ్గేదేలే... జీవన్ రెడ్డి సంచలన నిర్ణయం





-పిసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో కీలక భేటీ విఫలం

జగిత్యాల, మార్చి 24, (తెలంగాణ పత్రిక ):
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా వ్యవహారం జిల్లాలో రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఆయన నివాసానికి పిసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ప్రతినిధులు, విప్ ఆది శ్రీనివాస్ తదితరులు చేరుకుని పరిస్థితిని చర్చించారు. పార్టీ తరపున రాజీ ప్రయత్నాలు జరిగినప్పటికీ, జీవన్ రెడ్డి తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ నిర్ణయాల వల్ల జీవన్ రెడ్డి, ఆయన అనుచరులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వారికి అన్యాయం జరిగిందన్న భావన ఉన్నదని తెలిపారు. అయినప్పటికీ పరిస్థితిని సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించినా, జీవన్ రెడ్డి తన వైఖరిలో మార్పు చూపలేదు. పార్టీలో ప్రాధాన్యం లేకపోతే కొనసాగడం ఎందుకని ప్రశ్నించిన జీవన్ రెడ్డి, "తగ్గేదేలే" అన్నట్టుగా తన నిర్ణయంపై కట్టుబడి ఉన్నారు. ఇటీవల మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కలిసి పార్టీలో కొనసాగాలని కోరినా, "మీకో దండం" అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పిసీసీ చీఫ్ వెళ్లిన వెంటనే మీడియాతో మాట్లాడిన జీవన్ రెడ్డి, "కాంగ్రెస్ పార్టీలో ఇదే నా చివరి రోజు" అంటూ సంచలన ప్రకటన చేశారు. రేపు జరిగే సమావేశంలో తన భవిష్యత్ రాజకీయాలపై పూర్తి



వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. ఇదే సమయంలో ఆయన నివాసంపై ఉన్న "ఇందిరా భవన్" ఫ్లెక్సీలను కార్యకర్తలు తొలగించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుపై సందేహాలు రేకెత్తిస్తున్నాయి.

# ప్రైవేట్ కన్నా ప్రభుత్వా ఆసుపత్రులే ప్రాధాన్యం

**-తాము పనిచేసే ఆసుపత్రుల్లోనే చికిత్స ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంపొందిస్తున్న వైద్య సిబ్బంది**

**-సాధారణ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు**

**-మెరుగైన వైద్య సేవలకు నిలువెత్తు నిదర్శనం**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 24

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయి. ఈ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందే తాము సేవలందిస్తున్న అదే ఆసుపత్రుల్లో చికిత్స పొందడం విశేషంగా నిలుస్తోంది.నర్సింగ్ ఆఫీసర్లు , ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ , ఆఫీస్ సిబ్బంది నుండి డాక్టర్ల వరకు ఇదే తరహాలో తమ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు .సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమకు లభించే రీయింబర్స్‌మెంట్, హెల్త్ కార్డ్ వంటి సదుపాయాల కారణంగా పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు లేదా కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితి ఉండగా, భద్రాద్రి జిల్లాలో మాత్రం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులపైనే నమ్మకం ఉంచుతూ తమకు, తమ కుటుంబ సభ్యులకు అక్కడే చికిత్స చేయించుకుంటున్నారు. ఇటీవల పలువురు మహిళా సిబ్బంది తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. కొద్ది నెలల క్రితం పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ మమత సిజేరియన్ ద్వారా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వారం క్రితం అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ తగరం గణేష్ తన భార్యకు సుఖప్రసవం నిర్వహించి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అలాగే ఇల్లందు ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న రజని సిజేరియన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు.భద్రాచలం ఆసుప్రతిలో పనిచేస్తున్న డాక్టర్ ఆశా పర్వీన్ కి అదే ఆసుపత్రిలో సుఖప్రసవం జరిగింది.భద్రాచలం నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద కూతురికి డెలివరీ తర్వాత పుట్టిన శిశువు వెంటనే ఏడుపు రాకపోతే కొన ఊపిరితో ఉన్న శిశువును సైతం ఆ ఆసుపత్రిలోని పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స చేసి ఊపిరి పోసారు.అలాగే గడిచిన ఒక సంవత్సరం కాలం లో పదుల సంఖ్య లో సిబ్బంది భద్రాచలం, మణుగూర్ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగాయి. ప్రసవాలే కాకుండా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు కంటి ఆపరేషన్లు, ఎముకల ఆపరేషన్లు, గర్భసంచి ఆపరేషన్లు, మరియు ఇతర సేవలు సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో చికిత్స పొందారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆసుపత్రులలో వసతులు వైద్య ప్రమాణాలు



గణనీయంగా పెరిగాయని ఈ సంఘటనలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు.అన్ని ఆసుపత్రుల్లో 24 గంటల వైద్య సేవలు, ఉచిత రక్త పరీక్షలు, టీఫా స్కానింగ్, ఏసీ వార్డులు, పరిశుభ్రమైన వాతావరణం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, రోగులకు అనుకూల సౌకర్యాలు,సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల స్థానికంగానే చికిత్స పొందేలా ఆసుపత్రి ఉద్యోగుల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండటంతో ఉద్యోగులు కూడా తాము పనిచేస్తున్న ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు.ఉచిత చికిత్స కి కార్పొరేట్ ఆసుపత్రులలో అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్యోగులు తాము పనిచేస్తున్న ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వైనం ఇటీవల ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన నాణ్యమైన ఆధునిక వైద్య సేవలకు నిదర్శనం గా చెప్పవచ్చు .

# భూముల కోసం ఆదివాసీల పోరాటం ఉధృతం

## 9వ రోజు నిరాహార దీక్ష, బిక్షటనతో ఆహారం సేకరణ

**-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**- "భూములు సాధించే వరకు పోరాటం ఆగదు" అంటున్న ఆదివాసీలు**



కొత్తగూడెం, మార్చి 24:(తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు తమ భూ సమస్య పరిష్కారం చేసి భూములను అప్పగించాలని డిమాండ్ చేస్తూ గత 9 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. అయితే ఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో పాటు భూములను అప్పగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దీక్ష చేస్తున్న ఆదివాసీలకు ఆహారం లేకపోవడంతో, ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లోని కొత్తగూడెం వైపు ఉన్న దుకాణాల వద్ద బిక్షటన నిర్వహించారు. బిక్షటన ద్వారా ఆహారం సేకరించుకుని తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. "మా భూములను మాకు అప్పగించే వరకు బిక్షటన చేస్తూ అయినా నిరవధిక నిరాహార దీక్షను కొనసాగిస్తాం. మా హక్కుల కోసం చివరివరకు పోరాటం చేస్తాం" అని బిక్షటనలో పాల్గొన్న ఆదివాసీ మహిళలు, పిల్లలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళలు మాడి దుర్గ, కోర్స వీరమ్మ, సోరేం లక్ష్మి, నారం రాజకుమారి తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు కూడా బిక్షటనలో భాగస్వామ్యం కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఆదివాసీల సమస్యపై వెంటనే స్పందించి భూములను అప్పగించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 24

ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (ఆప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు .



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకముఖి హనుమాన్ కు స్వాముల పూజలు



ముధోల్: 24మార్చ్(తెలంగాణ పత్రిక)

మండలంలోని తరోడ గ్రామంలో గల చెరువు కట్ట వద్ద ఉన్న ఏకముఖి హనుమాన్ విగ్రహానికి అంజన్న స్వాములు మంగళవారం భక్తిశ్రద్ధలతో పూజలను చేశారు. గత కొన్ని నెలల నుండి పురాతన కాలం నాటి ఏకముఖి హనుమాన్ చెరువు కట్ట వద్ద వెలసింది. దీంతో అంజన్న దీక్ష పరులు హనుమాన్ విగ్రహానికి చంద్రం, జిల్లేడు ఆకులు, పువ్వులతో అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ప్రతిరోజు ఏకముఖి హనుమాన్ విగ్రహానికి పూజలను చేయనున్నట్లు అంజన్న దీక్ష పరులు రాకేశ్,గణేష్, స్వామి గౌడ్, భాస్కర్, సాయినాథ్, యోగేష్, శ్రీను, పవన్, కిట్టు, రామకృష్ణ, శ్రవణ్ లు తెలిపారు.ర

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**-రాజీయే రాజమార్గం**

**-ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 మార్చి



లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాజీయే రాజమార్గం అని ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఎస్పీ గారు మాట్లాడుతూ, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన వివాదాలు, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు పరస్పరం చర్చించుకుని రాజీకి రావచ్చని తెలిపారు. దీని ద్వారా కోర్టు విచారణలు, దీర్ఘకాల న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఇబ్బందులను నివారించవచ్చన్నారు. చిన్న చిన్న వివాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కంటే రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని ఆయన సూచించారు. "రాజీయే రాజమార్గం" అని పేర్కొంటూ, జుడీషియల్ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధుల్లో ఉన్న సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో న్యాయం లభిస్తుందని ఎస్పీ తెలిపారు.

# రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూపా దావ వసంత సురేష్

జగిత్యాల, మార్చి 24, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల రూరల్ మండలం హైదర్‌పల్లి గ్రామంలో మొక్కజొన్న పంట కుప్పలను జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దాదాపు సగం పంటను దళారులకు అమ్ముకొని క్వింటాకు రూ.800 వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సరైన సమయంలో ఎరువులు అందించడంలో విఫలమైందని, నకిలీ విత్తనాలను అరికట్టలేక రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారని



విమర్శించారు. విత్తనాల ధరలు కూడా అధికంగా పెరిగాయని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ హామీలను అమలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం కూడా అందించలేదని తెలిపారు. వరి పంటతో పాటు




మొక్కజొన్నకు కూడా క్వింటాకు రూ.500 బోనస్‌తో కలిపి రూ.2400 మద్దతు ధర ఇవ్వాలని రైతుల తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం అర్బన్ ( నూకపల్లి ) కాలనీలో చెత్త మంటలు

### ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధంలా పరిస్థితి

జగిత్యాల, మార్చి 24, (తెలంగాణ పత్రిక ):



జగిత్యాల పట్టణంలోని ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం అర్బన్ కాలనీ(నూకపల్లి) లో పరిస్థితి రోజురోజుకూ విషమంగా మారుతోంది. కాలనీకి సమీపంలో మున్సిపల్ సిబ్బంది చెత్తను వేయడం మాత్రమే కాకుండా, దానిని తరచూ కాల్చడం వల్ల ప్రాంతం మొత్తం పొగతో నిండిపోతోంది. ఈ దృశ్యం ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాన్ని తలపించేలా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం కాలనీవాసుల్లో ఆగ్రహం రేపుతోంది. నిన్న కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీవాసులు ఫిర్యాదు చేసి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ పొందారు. అయితే 24 గంటలు గడవకముందే నిన్న రాత్రి మున్సిపల్ సిబ్బంది మళ్లీ చెత్తను కాల్చడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. చెత్త మంటల వల్ల ఉత్పత్తి అవుతున్న విషపూరిత పొగ కారణంగా కాలనీలో నివసించే ప్రజలు శ్వాసకోశ సమస్యలు, ఆరోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, చెత్తను కాల్చడాన్ని తక్షణమే నిలిపివేయడంతో పాటు, చెత్తను ఇతర ప్రాంతాలకు తరలించి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి



ముధోల్:24మార్చ్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం ప్రత్యేక అధికారి నరసింహ మూర్తి తనిఖీలు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజనం స్వయంగా పరిశీలించారు. స్టోర్ గదిలో బియ్యం, పప్పు లు తదితర సామాగ్రిని వివరాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న మెనూ ప్రకారంగా భోజనాన్ని అందజేయాలని అన్నారు. విద్యార్థుల భోజన గదిలో పరిశీలించి పరిశుభ్రత ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈయన వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ అశోక్ తోపాటు తదితరులున్నారు.

## టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ముందస్తు అరెస్ట్

-ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై రవి గౌడ్ ఆగ్రహం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్యాన్ని అణచివేయడమేనని టిఆర్ఎస్వి నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మంగళవారం వేకువ జామున కంచర్ల రవి గౌడ్ ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూప్రజల సమస్యలపై ప్రశ్నించే నాయకులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ అరెస్టుల్లో నాయకులు ఎస్.కె అప్రోచ్, ఎండి అజ్జు, మట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై కేసులు నమోదు చేయాలి

-బాధితుల సమస్యలు ఓపికగా వినాలి.
-విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు.
-నెలవారీ నేర సమీక్షా సమావేశంలో
-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపిఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 మార్చి






జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పాల్గొన్నారు. జిల్లా పోలీసు అధికారులతో కలిసి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ , ఎస్సీ/ఎస్టీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసు స్థితిగతులను తెలుసుకొని పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో వేగం పెంచడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేసి, త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సున్నితమైన ఎస్సీ/ఎస్టీ కేసుల్లో నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. నేరాల నివారణలో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి రోడ్డు భద్రతను కాపాడాలని ఎస్హెచ్‌వోలకు ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని కూడా సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధుల్లో నేరాల నియంత్రణ కోసం రాత్రిపూట క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని తెలిపారు. డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి అండగా నిలవాలని సూచించారు. ప్రజల విశ్వాసం పెంపొందించేలా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, సీఐలు జార్జ్, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, రేణుక రెడ్డి, జాన్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు, జిల్లా ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 28న జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

-రాజీ మార్గమే -- రాజ మార్గం
-త్వరిత న్యాయ పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదిక
-జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, సులభంగా పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 2026 మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను పరస్పర రాజీ ద్వారా తక్కువ సమయంలో పరిష్కరించుకునే వీలు ఈ వేదిక ద్వారా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న వివాదాలు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, కుటుంబ సమస్యలు వంటి అనేక అంశాలను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు కోర్టు చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గి, సమయం మరియు వ్యయం రెండూ ఆదా అవుతాయని ఆయన వివరించారు. అదేవిధంగా లోక్ అదాలత్ ఒక శాంతియుత, రాజీ విధానంలో జరిగే పరిష్కార ప్రక్రియ కావడంతో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ విధానం ద్వారా కోర్టు కేసులు త్వరగా ముగిసి, ప్రజల్లో పరస్పర సౌహార్ద వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. న్యాయం త్వరగా అందించడంలో లోక్ అదాలత్ ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేస్తూ, జిల్లా ప్రజలు జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలకు శాంతియుత పరిష్కారం పొందాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు గారు పిలుపునిచ్చారు...



## చీకుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు




జహీరాబాద్ ప్రతినిధి మార్చ్ 24(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం చీకుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం న్యాల్ కల్ మండల పరిధిలోని చీకుర్తి ఉన్నత పాఠశాల లో విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు ఎచ్ ఎం రేష్మ యాస్మిన్ అన్నారు మంగళ వారం 9వ తరగతి విద్యార్థులు 10 వ తరగతి విద్యార్థుల కు వీడ్కోలు పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో 10 వ తరగతి విద్యార్థులు తమ గత పాఠశాల అనుభవాలు పంచుకున్నారు విద్యార్థులు తమ ఆటలు పాటలతో అందరిని అలరించారు అనంతరం ఎచ్ ఎం మాట్లాడుతూ భవిష్యత్ లో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని వారు కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి స్వామి హంస రాజేశ్వరీ సుధాకర్ జావేద్ సిబ్బంది శాంతమ్మ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు శిక్షణా కార్యక్రమం

-మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 24. (తెలంగాణ పత్రిక, )




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని బొద్దుగొండ గ్రామం రైతు వేదికలో, రైతులకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రైతులకు హెచ్ టి పత్తి వల్ల కలిగే ప్రతికూలతలు వివరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ వివరిస్తూ.. దీనివల్ల అధిక విత్తన ఖర్చు, అధిక నీటి అవసరం అలాగే నాటిన 100 రోజుల తర్వాత పత్తిలో పురుగును తట్టుకునే శక్తి తగ్గిపోతుంది. అదేవిధంగా పర్యావరణానికి హాని, ఆరోగ్య సమస్యలు, అధిక పెట్టుబడి జీవవైవిద్యానికి ముప్పు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మనోజ్ కుమార్, బొద్దుగొండ గ్రామ సర్పంచ్ బండ కృష్ణ , అలాగే రైతులు ఖాదర్ హుస్సేన్, శ్రీరాములు, సారయ్య, బొద్దుగొండ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

కోదాడ, మార్చి 24 తెలంగాణ పత్రిక:

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో వేంచేసియున్న రామాలయ అభివృద్ధికి 2022లో నూతనంగా ఏర్పడ్డ దేవాలయ కమిటీ కృషితో దేవాలయం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది నిత్య పూజలు అందుకుంటుందని దేవాలయ పాలకవర్గం తెలిపారు. కమిటీ తెలిపిన వివరాల ప్రకారం 1976 లో దాతలు ,గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో నిర్మాణం జరిగిందని అప్పటి పాలకవర్గం దేవాలయ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని 2022 లో దేవాలయ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత గ్రామ పెద్దలు దాతల సహకారంతో సుమారు 50 లక్షల విరాళాలు సేకరించి దేవాలయ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ ముఖద్వారం కళ్యాణమండపం, దేవాలయంలో చిన్న చిన్న అభివృద్ధి పనులు నిర్వహించారని ఇంకా పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే అప్పటిలో కృష్ణాజిల్లా వీర్లపాడు మండలం తాటి మగుమ్మి గ్రామానికి చెందిన బత్తుల నరసమ్మ రామ భక్తురాలు కావడంతో తన ఆస్తిలో నుండి 2ఎకరాల భూమిని అమ్మి స్వామి వారి కళ్యాణ మండపాన్ని నిర్మించారు ఆనాటి నుండి కళ్యాణ మండపంలో స్వామి వారి కళ్యాణం జరగలేదని కళ్యాణమండపం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైందని గుర్తు చేశారు. నేటి దేవాలయ పాలకవర్గం కళ్యాణ మండపాన్ని సంప్రోక్షణ చేసి కొత్త అంగులతో నిర్మించారని ఏప్రిల్ 27వ తారీకు జరగబోవు స్వామి వారి కళ్యాణం మహోత్సవం కళ్యాణమండపంలో జరుగుతుందని స్వామివారి కళ్యాణం రోజు కులమతాలకు అతీతంగా ప్రజలంతా పీఠలపై కూర్చోవచ్చు తెలిపారు. నూతనంగా ఏర్పడిన దేవాలయ కమిటీ చిన్న చిన్న సమస్యలు ఉంటే పెద్దల సమక్షంలో పరిష్కరించుకొని దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. స్వామివారి కళ్యాణం 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 వ సంవత్సరం అర్ధ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి గుడిబండ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కళ్యాణం అనంతరం దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భక్తులు అన్నప్రసాదాన్ని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని తెలిపారు.



# కుల గణన అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించిన కలెక్టర్

కామారెడ్డి , మార్చి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ & కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ ఆదేశాల మేరకు సెన్సస్--2027కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు కు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విక్టర్ ఆద్వర్యం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు , సూపర్‌వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 పనులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఛార్జ్ క్లర్కులు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు కు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 24.03.2026 నుండి 26.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమం మెనీ లోని సమావేశ మందిరంలో 3 రోజులపాటు 24 నుండి 26 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గల ప్రతి మండలం , మున్సిపాలిటీకి సంభందించిన ఛార్జ్ క్లర్కులు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు శిక్షణ లో పాల్గొన్నారు.

# డీలర్ కు పురుగుల మందులు అమ్మకూడదని నోటీసులు జారి

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 24



కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి ఎరువుల దుకాణంలో మండల వ్యవసాయ అధికారి యోగిత తనిఖీ చేయడం జరిగింది ఇప్పపెల్లి రోహిత్ ఫర్టిలైజర్ లో పెస్టిసైడ్ నిలువలను తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా రోహిత్ ఫెర్టిలైజర్ లో , పిసీలు, బిల్ బుక్స్, స్టాక్ బోర్డు లేనందున మరియు లైసెన్స్ లో కమిట్మెంట్ లేనందున మొత్తం స్టాక్ నిలువలను సీజ్ చేస్తూ డీలర్ రాజేషం ను మూడు రోజులలో సంజాయిసి ఇవ్వవలసిందిగా నోటీసులో జారీ చేయడం జరిగింది అప్పటివరకు ఎలాంటి అమ్మకాలు చేయకూడదని డీలర్ హెచ్చరించడం జరిగింది

# జాతీయ విపత్తులనుంది కాపాడుటకు దృష్టి సారించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,మార్చ్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని మినీసమావేశమందిరంలో మంగళవారం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణపై టేబుల్‌టాప్ వ్యాయామం అదనపు కలెక్టర్ విక్టర్ రెవెన్యు ఆద్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ వ్యాయామం ముఖ్యంగా వరదల వంటి విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధత శాఖల మధ్య సమన్వయం అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనపై అంశాలపై దృష్టి సారించింది. వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ బాధ్యతలు చర్చించారు అనుకరణ ద్వారా పరిస్థితులను అంచనా వేశారు సమాచారం పంచుకోవడం, సహాయక చర్యలు, పునరావాసంపై చర్చించారు అగ్నిమాపక శాఖ తమ అత్యవసర వ్యూహాలను వివరించింది. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడానికి ముందస్తు ప్రణాళిక అవసరమని, సమాజంలో అవగాహన కూడా చాలా ముఖ్యమని తెలిపారు ఎండిఎన్ఎసూచనలను కూడా పరిగణలోకి తీసుకుని, జిల్లా విపత్తు నిర్వహణ వ్యవస్థను మెరుగుపరచాలని నిర్ణయించారు. అన్ని శాఖలు కలిసి మరింత సమర్థవంతంగా విపత్తులను ఎదుర్కొనేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆపన్న హస్తం





-పాములపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 24:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అయొక్క గ్రామానికి చెందిన దొంతగాని అమరేందర్ గత కొన్ని రోజుల క్రిందట ప్రమాదవశాత్తూ తాటి చెట్టు మీద నుంచి జారిపడిన కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స కొరకు వెళ్లి ఆపరేషన్ చేయించుకొని ఇటీవలే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మరియు గ్రామ సర్పంచ్ కుసుకుంట్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణ రెడ్డి మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారిని పలకరించి వారి యొక్క ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం 4వ వార్డు మెంబర్ గా పోటీచేసిన కుర్రి రేణుక భర్త కుర్రి గురువయ్య ను పరామర్శించి ఇరువురికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు గ్రామంలో ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఎటువంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అండగా ఉంటుంది అని తెలియచేయడం జరిగింది. అలాగే నిరుపేద అయిన దోంతగాని అమరేందర్ కి గత కొన్ని రోజుల క్రితం ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేసి బేస్మెంట్ బిల్లు కూడా అతని ఖాతాలో పడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధు గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మంద్ర యాదగిరి , ప్రధాన కార్యదర్శి, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి







-జూపాక శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి.

గోదావరిఖని మార్చి 24 తెలంగాణ పత్రిక ప్రతినిధి).

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సభను అంతర్గాం మండలం పెద్దంపేటలో నిర్వహన చేసి ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి కాగడాలతో నివాళులు అర్పించి గ్రామంలో ఊరేగింపు ప్రదర్శన చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ . బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ మరణించి 95 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో నిజమైన స్వాతంత్ర్యం లేదన్నారు. భగత్ సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం ఈ దేశానికి అవసరం అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న తప్పుడు చట్టాల మూలంగా దేశ సంపద మొత్తం కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్లిందన్నారు. దేశ వనరులను, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు గంప గుత్తగా అప్పగించే దళారీ ప్రభుత్వాలను యువతరం ప్రశ్నించాలన్నారు. ఒకపక్క సామ్రాజ్యవాదం, మరొక పక్క పెట్టుబడిదారీ విధానం వారి మధ్య జరుగుతున్న ఆధిపత్యం మూలంగా మూడో ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నాయన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాల్సిన భారత ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో చమురు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతూ ప్రజల జీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతుందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలను చేసి అమలు జరపడంలో విఫలం అవుతున్నారన్నారు. దేశంలో స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమానికి యువత సిద్ధం కావాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడి దేశ భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు ఆడెపు శంకర్, ఈసంపల్లి రాజేందర్, బుషిపాక దేవయ్య మార్త రాములు, మాటేటి పోషం ఇనుగాల రాజేశ్వర్, తీగుట్ల రాములు, తూళ్ల శంకర్ కలువల రాయమల్లు పెండ్యాల ఓదెలు,తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం

-సీజ్ చేసిన 60 టన్నుల ఇసుకను మెదక్ సాండ్ బజార్కు తరలింపు

-మెదక్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 మార్చి





ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీస్, రెవిన్యూ సంయుక్త ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. మంగళవారం రోజున మెదక్ పసుపులేరు వాగు దగ్గర గంగమ్మ గుడి, ఎల్లమ్మ గుడి పరిసరాల ప్రాంతములో అక్రమ ఇసుక రవాణా చేసే దారిని గుర్తించి అట్టి దారిని జేసీబీ తో త్రవ్వి మరియు అక్రమంగా నిలువ చేసిన 60 టన్నుల ఇసుకని గుర్తించి అట్టి ఇసుకని టిప్పర్ల ద్వారా మెదక్ లో ఉన్న సాండ్ బజార్ కు తరలించటం జరిగిందన్నారు. మెదక్ తాసిల్దార్ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను గ్రామస్తుల సమక్షంలో వేలం

-తాసిల్దార్ శ్రీనివాస్ చారి

వెల్దుర్తిమండలప్రతినిధి,మార్చ్24(తెలంగాణ పత్రిక):





వెల్దుర్తి మండల పరిధి ఉపులింగాపూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం అక్రమంగా నిల్వచేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు గత వారం రోజుల క్రితం ముగ్గు పోసి స్వాధీనం చేసుకున్న విషయం పాఠకులకు విదితమే; ఉప్పు లింగాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను మంగళవారం గ్రామస్తుల సమక్షంలో వేలం వేయడం జరిగిందని తాసిల్దార్ శ్రీనివాస్ చారి ఆర్ఐ నర్సింగ్ యాదవులు తెలిపారు. ఈ వేళములో 16 మంది పాల్గొన్నారు అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యధికంగా 52 వేలకు పాట పాడి కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ వేళలో వచ్చిన డబ్బులను మెదక్ జిల్లా కలెక్టర్ పేరా డిడి రూపంలో డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు ఇకనుండి ఎవరైనా మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే వాల్టా చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహణ

తెలంగాణ పత్రిక/దమ్మపేట (మార్చి 24)

దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ పగడాల రమాదేవి ఆధ్వర్యంలో 01.04.2024 నుండి 31.03.2025 కాలపరిమితి వరకు ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఇంకుడు గుంతలు, ఉపాధి కూలీల వేతనాలు, మరుగుదొడ్ల తాలుఖా సంబంధించిన బిల్లులు, లబ్ధిదారులకు చెల్లించని, అందని అమౌంట్ వాటి గురించి తెలియచేయడానికి అని తెలియజేశారు, ఈ సమావేశంకి ఉపాధి హామీ హక్కుదారులలో ఒకరు అయిన కునుసోతు నాగమణి ని సమావేశ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మరియు బ్లాక్ రిసోర్స్ పర్సన్ ఎస్.రాజు ఆడిట్ తనిఖీ నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ 2005 లో చట్టం ఏర్పడిన ఈ పథకం అవగాహన కల్పించే విధంగా సమావేశం నిర్వహించబడుతుంది అని, నిజమైన కూలీలు నష్టపోయారా, వర్క్ క్వాలిటీగా జరిగిందా లేదా తనిఖీలో సమాచారం సేకరించబడింది అన్నారు. తదనంతరం బి.ఆర్.పి ఎస్ రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యం వలస నివారణ, భూగర్భ జలాల అభివృద్ధి, సుస్థిర ఆస్తుల రూపకల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పథకాన్ని తీసుకొచ్చాయని తెలియజేస్తూ ఆడిట్ వివరాలు వివరించారు. హాక్కుదారుల వేతనాలు రూ.21,16,120/-, సామాగ్రి రూ.1,52,643/- మొత్తం రూ. 22,68,753/- అన్నారు. పంచాయతీరాజ్ విభాగంలో మూడు పనులకు గాను రూ.17,57,900/- ఖర్చు చేయడం జరిగింది అని, లేబర్ బడ్జెట్ పూర్తిస్థాయిలో వినియోగించలేదని ఒక కోటి 64 లక్షల రూపాయల గాను 22 లక్షలు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. రూ.1,41,41,237/- రూపాయలు మిగులు బడ్జెట్ గా గుర్తించబడింది అన్నారు. మొత్తం 24 పనులు చేశారు అని మట్టి రోడ్డు నిర్మాణం పనులు 1, ఫీల్డ్ ఛానల్ పనులు 5, ఫీడర్ ఛానల్ పనులు 3, చెరువుల పూడిక పనులు 3, ఇంకుడు గుంత నిర్మాణ పనులు 3, నర్సరీ పనులు 2, రోడ్ సైడ్ ప్లాంటేషన్ 1, రెవెన్యూ ప్లాంటేషన్ 1, కొబ్బరి మొక్కల పెంపకం 4, డ్రాగన్ ఫ్రూట్ పెంపకం 1 గా తెలియజేశారు. మూడు ఇంకుడు గుంతల లబ్ధిదారుల అమౌంటు ఒకటిన్నర సంవత్సరం అయినప్పటికీ ఇప్పటికీ ఇద్దరికి మెటీరియల్ తాలుఖా అమౌంట్ అందలేదని ఆడిట్ లో తెలియజేశారు. పని కొరకు డిమాండ్, పని వద్దు అని నో డిమాండ్ తాలుఖా పత్రాలు నిర్వహణ చేయలేదని, జాబ్ కార్డ్ అప్డేషన్ పూర్తిస్థాయిలో జరగలేదని, వేతన రసీదు పంపిణీ పూర్తిస్థాయిలో జరగలేదని, రిజిస్టర్లు పూర్తిస్థాయిలో నిర్వహణ చేయలేదని, ప్రతి నెలకి ఒకసారి నిర్వహించే సమావేశాలు పెట్ట లేదు అని, లబ్ధిదారులు పని చేసే దగ్గర టెంటు, నీళ్ళు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, నర్సు అందుబాటులో ఉండే విధంగా నిర్వహణ చేయలేదని, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయలేదని, వర్కర్ ఇష్యూ డీటెయిల్స్ నోటీసు బోర్డులో అంటించలేదని, ప్రతి పనికి నియమ బోర్డు పెట్ట లేదని, 24 పనులకు గాను 23 పనులకు నియమ బోర్డు పెట్టలేదని, ఈజీఎస్ క్యాష్ బుక్ తనిఖీ వారికి అందించలేదని, నల్లకుంట ప్లాంటేషన్ లో 713 మొక్కలు గాను 53 మొక్కలు బతికి ఉన్నాయి అని, కొబ్బరి మొక్కలు నాలుగు మంది లబ్ధిదారులకు 443 మొక్కలు గాను 163 మొక్కలే బతికి ఉన్నాయి అని 330 మొక్కలు చనిపోయాయి అని, నర్సరీలో 34,000 మొక్కల గాను 6,830 మొక్కలు ఉన్నవని మిగతావి పంపిణీ చేసిన తాలుఖా డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్, హోం స్టేట్ రిజిస్టర్ తనిఖీ వారికి ఇవ్వలేదని, మూడు చెరువుల పూడిక పనులు క్యాపిటల్, ఎన్ఓసి రిజిస్టర్ ఆడిట్ వారికి ఇవ్వలేదని, రెండు వర్క్ బిల్లులు 200 హక్కుదారుల హాజరులో తొమ్మిది పని దినాలకు గాను 12 దినాలకు పేమెంట్ చేయడం జరిగిందని అనగా మూడు రోజుల పని దినాలకు అధిక పేమెంట్ చేశారని, ఇద్దరు లబ్ధి లబ్ధిదారులకు 150 కొబ్బరి మొక్కలు గాను 6950 ఖర్చు చేశారని ఎం.బి పరిశీలించగా మొక్కలు ఖర్చు కంటే ప్లాంట్ మెటీరియల్ ఖర్చు ఎక్కువ చేశారని, 24 మొక్కలకు అదనంగా పేమెంట్ చేశారని తదితర వివరాలు సమావేశంలో వచ్చిన ఉపాధి హామీ హక్కుదారులకు గ్రామస్తులకు తెలియజేయగా కార్యదర్శి బండి అనంత కుమార్ వివరాలను నోట్ చేసుకొని మరొక మారు ప్రజలకి చదివి వినిపించి మరలా నిర్వహించే సమావేశం కు పూర్తి వివరాలు అందించని ఫీల్డ్ అసిస్టెంట్ పై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. తదనంతరం సర్పంచ్ సమావేశం ఉద్దేశించి ప్రజలను మాట్లాడమని అనగా కొందరు సమావేశం నిర్వహణను ముందుగానే హక్కుదారులకు గ్రామస్తులకు చాటింపు ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పూణేం పోలమ్మ, గ్రామస్తులు, ఉపాధి హామీ హక్కుదారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 మార్చి

జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. మంగళవారంవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికరులు ఉపగణాంక అధికారులతో అదనపు జనగణన అధికారి లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రభుత్వం అమలు చేయబోయే ప్రణాళికలలో భాగంగా సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని, ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్ / అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేయాలి వాటిని ఆర్టీసీ కే కేటాయించాలి

-సిఐటియు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ డిపో ముందు ధర్నా

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి24:(తెలంగాణ పత్రిక):-

టి ఎస్ ఆర్ టి సి లో ఇటీవల ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సు స్కీం లను పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా వారికి అప్పగించడం ఆర్టీసీని మూసివేయాలని ఆలోచనలో ఉన్నదని సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు స్థానిక ఆర్టీసీ డిపో ముందు యాజమాన్యం చేస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటి నాయకులు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు మౌలిక వసతుల కల్పన పేరుతో ఆర్టీసీకి ఉన్న భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. బిసిసి పద్ధతిలోనే విద్యుత్ బస్సులు తీసుకొస్తే మొత్తం డ్రైవర్లు మెకానికులు ఉద్యోగాలను కోల్పోతారని అదే విధంగా కండక్టర్లు కూడా అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతారని వారు తెలిపారు. ఆర్టీసీ సంస్థని నేరుగా విద్యుత్ బస్సులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మూర్తి రవి నాయక్, గాయం వెంకటరమణారెడ్డి, సత్యనారాయణరావు, మల్లయ్య, పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం

-రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయొద్దు

సూర్యాపేట మార్చి24:(తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆపరేషన్ రోప్" కార్యక్రమం చేపట్టడం జరిగినదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. దీనిలో భాగంగా మంగళ వారం కుడ కుడ రోడ్డులో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్, రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు




సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

# హల్దీ ప్రాజెక్టు వెనక ఉన్న నీళ్లలో గుర్తుతెలియని మృతదేహం కలకలం

-దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ రాజు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 24 (తెలంగాణ పత్రిక):



మాసాయిపేట మండలం హకీంపేట గ్రామ పరిధిలోని గోపాలకృష్ణ పురం సమీపంలోని హల్దీ ప్రాజెక్టు వెనుక ఉన్న నీళ్లలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా కలకాలం రేపింది. మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు వెల్దుర్తి ఎస్ఐ రాజు వెంటనే సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయట చేయించి పరిశీలించారు. ఈ ఘటనపై మృతుడి వివరాలు గుర్తుపట్టలేక ఉండడంతో గుర్తించలేకపోయామని తెలిపారు. మృతదేహం గుర్తింపునకు సంబంధించి స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే వెంటనే వెల్దుర్తి పోలీస్ నెంబర్ 8712657931 తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రాజు వెల్లడించారు.

# నేడే దమ్మపేట వారాంతపు సంత వేలం పాట

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 24)



దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు 2026-27 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయతీ పరిధిలో వారాంతపు సంత వేలం వేయుటకు రూ.1,15,000/- ఒక లక్ష పదహేను వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయిస్తూ భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము వారు ఉత్తర్వులు జారీ చేశారు. వేలం పాటను గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు మండల పంచాయతీ అధికారి వారి సమక్షములో నిర్వహించబడుతుంది అని, వారాంతపు సంత వేలంపాటలో పాల్గొనే వారు రూ. 5000/- ఐదు వేల రూపాయల ధరావత్తు సొమ్ము జమ చేయడానికి, వేలం పాట లో పాల్గొనటానికి ఆసక్తి గలవారు సకాలంలో హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు.

# కొనసాగుతున్న డ్రైనేజీల్లో పూడిక తొలగింపు



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 10)

దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో డ్రైనేజీ లలో పూడిక ను తీయించే కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను మంగళవారం పాలక వర్గ సభ్యులు పరిశీలించారు. ప్రత్యేక పారిశుధ్య సిబ్బందితో డ్రైనేజ్ లలో ఉన్న పూడికను తీయిస్తూ వచ్చిన వ్యర్థాలను ట్రాక్టర్ ల ద్వారా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, ధర్మసోతు పద్మ, పారిశుధ్య సిబ్బంది తదితరులు .

# విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత సైబర్ ఫ్రాడ్స్ పై అవగాహన




వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 24 (తెలంగాణ పత్రిక):

నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ లో భాగంగా సెంటర్ ఫర్ లిటరసీ కౌన్సిలర్స్ వద్ల నాగేందర్, శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత సైబర్ ప్రాన్స్ పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. బ్యాంక్ అకౌంట్లో రకరకాల కేవైసీ నామిని డిజిటల్ పేమెంట్స్ వాటిపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయులు నరసింహారెడ్డి వెంకటస్వామి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం, ఆశా, అంగన్వాడీ కార్మికులకు వేతనాలు పెంచాలి

-సీఐటీయూ డిమాండ్



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 24

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యహ్నబోజనం కార్మికులు, ఆశ, అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచలేదని, వారి సమస్యల పరిష్కారం కొరకు ఎటువంటి చర్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకోలేదని సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు అన్నారు.మంగళవారం మధ్యహ్న బోజనం కార్మికుల మండలకమిటి సమావేశం సత్యవతి అద్యక్శతన స్తానిక సి ఐ టి యు కార్యలయంలో జరిగింది. ఈ సందర్బంగా మురహరి రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రెండున్నర ఏళ్ళు కావస్తున్న స్కీమ్ వర్కలకు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రస్తావన రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో చర్చకు రాకపోవపోవడం దురదృష్టకరమని అన్నారు. తమ సమస్య లు పరిష్కారించాలని వేతనాలు ప్రతి నెల సక్రమంగా ఇవ్వాలి అని మండల, జిల్లా స్తాయి సంబదిత అదికారులకు మెర పెట్టుకున్న ప్రయోజనం లేదని రాష్ట్ర స్తాయి అదికారులకు మెర పెట్టు కునేందుకు రాష్ట్ర రాజదానికి బయలదేరితే తీవ్రమైన నిర్బందం గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రయోగిస్తుందని, కార్మికుల ఇండ్ల పైకి వచ్చి దొంగల్లా వేటాడి హౌజ్ అరెస్ట్ లు చేస్తున్నారు అని విమర్శించారు. ఆశ, అంగన్వాడీ, మద్యహ్నబోజనం కార్మికుల కు వేతనాలు పెంచాలని చట్టబద్ద సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జయ, ఈశ్వరమ్మ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధిపై సమగ్ర నివేదికలు సమర్పించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.


తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 24:



ములుగు జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచేందుకు చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత శాఖలు సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా పర్యటక అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం మాస్టర్ ప్లాన్ లో భాగంగా , జిల్లాలోని అన్ని చారిత్రక దేవాలయాలను, పురాస్తు కట్టడాలను, ప్రకృతి అందాలకు కొలువైన ఏటూరు నాగారం, తాడ్వాయి, ప్రపంచ ప్రఖ్యాత గాంచిన రామప్ప ఆలయం, మేడారం , గోదావరి నదీ తీరం, జల విహారాలు, తరితర ప్రాంతంలో పర్యాటక మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశం లో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, టూరిజం మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్, ప్రొఫెసర్ పాండురంగారావు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పేద ప్రజలకు అండగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

కామారెడ్డి ,మార్చ్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవానీపేట గ్రామానికి చెందిన నర్సాగౌడ్ కుమారుడు అరవింద్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ గారు వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి నర్సాగౌడ్ గారి కుమారుడు అరవింద్ గౌడ్ కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి అరవింద్ గౌడ్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు





-ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 24:.

జిల్లాలో సరిపడా నిల్వలు.. యధావిధిగానే సరఫరా జరుగుతుంది.సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు. జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షిస్తున్న డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై, మానిటరింగ్ కమిటీ కన్వీనర్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ సయ్యద్ షా ఫైసల్ హుస్సైని ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ సందర్భంగా 23.03.2026 న జిల్లాలో 960 డొమెస్టిక్ సిలిండర్లను డెలివరీ చేశామని తెలిపారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నెల 24 వ తేదీ వరకు జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 47 డొమెస్టిక్ సిలిండర్ లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 31 కేసులు నమోదు చేశారని చెప్పారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-కలెక్టర్ ఆఫీస్ ముట్టడి
-భారీగా తరలిన ఆశ వర్కర్లు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చి 24 )





ఆశ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత పదిహేను రోజుల నుండి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం బి ఆర్ టి యూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కాలువల లలిత ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి భారీ ప్రదర్శన నిర్వహించి వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ధర్నా లో మద్దతుగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి కూర్చోవడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 18వేల కనీస వేతనం ఇస్తామని ,ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఆ దిశగా చర్యలు లేవని మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఆశా వర్కర్లకు ఒక రూపాయి కేటాయించకుండా 18 వేల రూపాయల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. జిల్లాలో ఇద్దరు మహిళలు ఉన్న ఆశ ఆడబిడ్డలు రోడ్లమీదకి వస్తున్న వారికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉంటే వారి కుటుంబాల జీవనం కొనసాగడం ఎలా అని ప్రశ్నించారు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల బి ఆర్ టి యూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి ,వరంగల్ బి ఆర్ టి యూ జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, నాయకులు మహేశ్వరి సంధ్య లత అనిత సాలమ్మ వసుమతి మంజుల సునీత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి నిధులు కేటాయించాలంటూ ఏబీవీపీ నిరసన



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో చేనేత విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ మంగళవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ లోపల్లి రాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగితే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ ఇన్‌చార్జి పూజ కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ, ఫణి కిషోర్, సిరిసిల్ల టౌన్ వైస్ ప్రెసిడెంట్ కేసరి శివసాయి, నిఖిల్, అరుణ్, లావణ్య, శృతి, స్వాతి, పావని తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందవద్దు

-జిల్లా పౌర సరఫరాల అధికారి ఎల్. బుచ్చిబాబు వెల్లడి ..



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 24, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల జిల్లాలో వంట గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా పౌర సరఫరాల అధికారి ఎల్. బుచ్చిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారులు బుకింగ్ చేసుకున్న వరుస క్రమం ప్రకారం గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను డెలివరీ చేస్తాయని ఆయన స్పష్టం చేశారు.మున్సిపాలిటీ పరిధిలో బుకింగ్ చేసిన 25 రోజుల్లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల్లోపు గ్యాస్ సిలిండర్లు డెలివరీ అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీల వద్ద ఉన్న నిల్వల ఆధారంగా బుకింగ్ తేదీల ప్రకారం పంపిణీ జరుగుతుందని,వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. నిల్వల విషయంలో అనవసర ఆందోళనలకు గురికావద్దని ఈ సందర్భంగా సూచించారు.

# నగరంలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బంక్‌ల వద్ద బారులు తీరవద్దని సూచించారు. సోషల్ మీడియా పుకార్లు నమ్మవద్దన్నారు.

# విజయవాడ హైవేలో ఎలివేటెడ్ కారిడార్

-మొదటిపేజీ తరువాయి

జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై నారాయణరెడ్డి ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళు _న్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా.. డబుల్‌డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కామారెడ్డికలెక్టరేట్ ఎదుట టిపిటిఎఫ్ నిరసన

కామారెడ్డి ,మార్చ్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సకినాల అనిల్ కుమార్ , చింతల లింగం గారు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం కేటాయించాలని,పిఆర్సిని వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి,2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు,డిఏలు విడుదల చేయాలని, విద్యా రంగంలో కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థ విధానాన్ని రద్దుచేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలని, కేజీబీవీ మోడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మెమోరాండం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలోఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సకినాల అనిల్ కుమార్ , చింతల లింగం ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శిలు కె నరేందర్ గోపు శ్రీను రాజ్ కుమార్ సునీల్ కుమార్ హరీష్ కృష్ణమూర్తి రాజశేఖర్ శ్రీధర్ రెడ్డి గాంధారి మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి సి రమేష్ కుమార్ నరసింహారావు ఫెడరేషన్ సీనియర్ నాయకులు కే శ్రీనివాస్ పి అంజయ్య అశోక్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షురాలు నళిని మేడం లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి లక్ష్మీ మేడం హేమలత మంగమ్మ హిరణ్మయి విజయశ్రీ శ్రీవాణి ప్రవీణ గారు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం కేటాయించాలని,పిఆర్సిని వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ




ప్రయోజనాలను ఏక మొత్తంలో విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి,2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు,డిఏలు విడుదల చేయాలని, విద్యా రంగంలో కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థ విధానాన్ని రద్దుచేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలని, కేజీబీవీ మోడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మెమోరాండం సమర్పించారు.

## పెంటఖుర్దు హనుమాన్ స్వాముల మండల బిక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీ బాలయోగి కృష్ణ మహారాజ్

తెలంగాణ పత్రిక బోధన్ మండలం మార్చి 24..

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటకుర్తి గ్రామంలో హనుమాన్ స్వాముల మండల బిక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలయోగి కృష్ణ మహారాజ్ హాజరై హనుమాన్ స్వాములతో కలిసి పాదయాత్ర అనంతరం పాటలు పాడుకుంటూ భజనలు చేసుకుంటూ పెంటఖుర్ద్ గ్రామంలో హనుమాన్ స్వాములు బాల స్వాములతో కలిసి పాటలు పాడుకుంటూ మల్లికార్జున స్వామి దేవాలయంలో మండల బిక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి బాలయోగి కృష్ణ మహారాజు రావడం చాలా ఆనందంగా ఉందని గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు స్వామివారు మా గ్రామానికి వచ్చి స్వాములతో కలిసి మండల బిక్షలో పాల్గొన్నందుకు ఆయనకు ధన్యవాదాలు చేశారు హిందూ ధర్మం మరవకుండా ప్రతి ఒక్కరు నిత్యం భగవంతుని కొలవాలని అన్ని మాలాధారణ కంటే హనుమాన్ మాలాధారణ చాలా ముఖ్యమని హనుమాన్ మాల ధరించిన ప్రతి ఒక్కరు భావితరాల వారికి ఆదర్శమని బాలయోగి కృష్ణ మారాజు అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వెంకటేష్ ఉప సర్పంచ్ వినోద్. మాజీ సర్పంచ్ వీరన్న పటేల్ చిట్టెపు కుల సంఘ అధ్యక్షుడు సాయి పటేల్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మండల బిక్ష కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించుకున్నారు పెంటఖుర్ద్ గ్రామంలో



# 3వ సారీ జాతీయ డైరెక్టర్ గా ఎన్నికైన రవీందర్ రావు కు ఘన సన్మానం





-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నాబార్డ్ అనుబంధ సంస్థ జాతీయ డైరెక్టర్ గా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొండూరి రవీందర్ రావుని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పుట్టిన ఊరు తోపాటు మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పేరు సంపాదించడం గర్వకారమునమని,ఆయన చేసిన సేవలు మరువలేనివని, వారికి మూడోసారి ఏకగ్రీవానికి సహకరించిన నాబార్డ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, కొండూరి రవీందర్రావు మాట్లాడుతూ"ముందుగా నన్ను ఏకగ్రీవంగా చేసిన నాబార్డు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మీ అందరి సహకారంతో ఆదరణతో మళ్లీ ఎన్నికైనందుకు నాబార్డ్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మళ్లీ అవకాశాన్ని ఇచ్చినందుకుగాను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి రైతులకు సేవలు అందిస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి పట్టణ అధ్యక్షులు పెద్దవేనీ వెంకట్ యాదవ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, రాజుపేట సర్పంచ్, మాజీ ఏఎంసి డైరెక్టర్, హనుమంత రెడ్డి, ఉప సర్పంచ్, కమలాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు వార్డు సభ్యులు చిలక ప్రశాంత్ ఎగదండి స్వామి, గ్యార దేవరాజు, ఎగదండి అర్జున్, లింగం యాదవ్ రత్నాకర్ దేవేందర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం..

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మూడోసారి నాబార్డ్ అనుబంధ సంస్థ జాతీయ డైరెక్టర్గా ఎన్నికైనందుకుగాను రవీందర్ రావు కి ఘనంగా శాలువాతో సన్మానించి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు వీరి వెంట పల్లె శ్రీనివాస్, గుడి కాడి శ్రీకాంత్, ఎర్ర శ్రీనివాస్, అరిగే రమేష్, బరిగల రమేష్, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం త్రాగునీరు అందేలా చూడాలి...మున్సిపల్ చైర్మన్





-నీటి సరఫరా లో నాణ్యత సాంకేతిక సమస్యలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 24:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్, డి.ఈ, ఏ.ఈ, మరియు వాటర్ వర్క్స్ అధికారులు కలిసి వాటర్ బేస్ వద్ద ఉన్న నీటి ఫిల్టర్ బాడీలను ప్రత్యక్షంగా పరిశీలించి విశ్లేషించారు. ఈ సందర్భంగా నీటి నాణ్యత, సరఫరా విధానం మరియు సాంకేతిక సమస్యలను సమీక్షించి, ప్రజలకు శుద్ధమైన తాగునీరు నిరంతరం అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే వాటర్ బెడ్ 1మరియు 2లను తక్షణమే శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. అమృత పథకం (అమృత స్కీం) కింద నిర్మాణంలో ఉన్న కొత్త వాటర్ ట్యాంకులను కూడా ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యతను తనిఖీ చేసి, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి




సదాశివనగర్, మార్చ్24(తెలంగాణ పత్రిక):

రైతులు సహకార సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా సహకార సంఘ ఇంచార్జీ భూమయ్య అన్నారు.సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి సహకార సంఘం మహాజన సభను మంగళవారం సహకార కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మహాజన సభకు సరైన కోరం లేకపోవడంతో ముగింపు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి,సీఈఓ లింగమూర్తి,మాజీ సహకార సంఘ సభ్యులు,రైతులు ఉన్నారు.

## క్షయ నివారణకు కృషి చేద్దాం



సదాశివనగర్, మార్చ్24(తెలంగాణ పత్రిక):

క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సదాశివనగర్ మెడికల్ ఆఫీసర్ హరీష్ పిలుపునిచ్చారు.క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వాస్పత్రిలో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు.క్షయ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరి కృషి ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి వ్యాధి నివారణకు కృషి చేయాల్సిన బాధ్యత వైద్యసిబ్బందిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని షబ్బీర్ అలీ కి వినతి



కామారెడ్డి ,మార్చ్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని కామారెడ్డి జిల్లా సోమారంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం గ్రామానికి చెందిన పలు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువచ్చారు. షబ్బీర్ అలీ గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు చెప్పటం జరిగింది.

## గ్రామ సమైక్య సంఘ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ సమైక్య సంఘం భవనానికి సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సగౌడ్ భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణానికి సహకరించిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయంతో పాటు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నరసయ్య గౌడ్ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి జిల్లా సమైక్య అధ్యక్షురాలు భాగ్య వివోఏ లు వార్డు సభ్యులు ఈరవేణినరేష్.. రెడ్డి మల్ల రాజనర్సు ఎగదండి స్వామి దేవరాజ్ సీసీలు సురేందర్ బాబు ఏపిఎం జయసుధ తదితరులు పాల్గొన్నారు

## గౌడ మహా సభలో నూతన గౌడ సర్పంచ్లను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 24 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ తొండు పల్లి ఎంఎస్ గార్డెన్ లో మంగళవారం నాడు గౌడ మహాసభ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల గౌడ సంఘ సభ్యులు గౌడ సామాజిక వర్గం నాయకులు పాల్గొని గౌడ సమస్యల గూర్చి గౌడ సమాజం అందిస్తున్న సేవలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మండలంలో నూతనంగా సర్పంచ్ గా నియమితులైన గౌడ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలమకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, ఎలుగని ప్రభాకర్ గౌడ్, సునీత సత్యనారాయణ గౌడ్, దవణాకర్ గౌడ్, అనేగౌని శ్రీకాంత్ గౌడ్, వేణు గౌడ్, కుమార్ గౌడ్, గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 24:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం లోని అద్దంకి రహదారిపై సోమవారం రాత్రి ఒంటిగంట సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మరణించిన ఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా మాడుగుల పల్లి మండలం కొయ్యలపాడు గ్రామానికి చెందిన నిమ్మ నాగయ్య సోమవారం మధ్య రాత్రి అందాజ 01:00 గంటల సమయంలో మాడుగులపల్లి నుండి మిర్యాలగూడ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా కుక్కడం సాల్వెన్సీ మిల్ వద్ద ఒక గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే అతను చనిపోవడం జరిగింది. చనిపోయిన వ్యక్తిని మిర్యాలగూడ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ కు తరలించినారు, ఇట్టి విషయాన్ని తెలుసుకొన్న అతని భార్య నిమ్మ నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ముగ్గురు పిల్లలు ఒక అమ్మాయి ఇద్దరు అబ్బాయిలు సంతానం.అని తెలిపారు.

## దిమ్మె వేశారు... బిగించడం మరిచారు

**-అధికారులు స్పందించాలి అంటున్న రైతులు.**



రంగారెడ్డి,మార్చి 24(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

దిమ్మె వేశారు... బిగించడం మరిచారని గ్రామ రైతులు,ప్రజలు కోరుకుంటున్నారు.వివరాల్లోకి వెళ్తే... రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో వేముల్ నర్వ నుంచి వచ్చే దారిలో పాఠశాల ముందు కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కోసం దిమ్మెను ఏర్పాటు చేశారు కానీ,నేటికి అక్కడ కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం లేదని గ్రామ ప్రజలు,రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా,గత సర్పంచ్ హాయంలోనే ఇక్కడ కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పలు మార్లు గ్రామస్తులు చెప్పిన గానీ అధికారులు స్పందించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.మరి ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని కోరుకుందాం...

# ప్రజల్ని , సమస్యలను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు






**-ఇల్లందు మాజీ ఎం.ఎల్.ఏ. గుమ్మడి నర్సయ్య**

కామారెడ్డి ,మార్చ్ 24, ( తెలంగాణ పత్రిక్ల )

ప్రజల్ని విస్మరించి సమస్యలను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు అని ఇల్లందు మాజీ ఎం.ఎల్.ఏ. గుమ్మడి నర్సయ్యఅన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మికుల మహాసభలో మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ప్రజలు ఎదురకొంటున్న సమస్యలను ఏమాత్రం పట్టించుకోక పోవడం సిగ్గుమాలిన పని అన్నారు. ధరలు పెరిగి పోయి, సమస్యలు సతమత మౌతున్న కూడా పాలకులకు దున్నపోతుపై వడగండ్ల వాన పడ్డట్టు ఉంది అన్నారు. పోడుభూముల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారించడం శోచనీయం అన్నారు. ఉపాధి హామీ పథకంను మార్చి వేసి వ్యవసాయ కూలీల పొట్టగొడుతున్నారు అన్నారు. వ్యాపారం, ఆయుధాలను అమ్ముకోవడానికి అమెరికా ప్రపంచ దేశలా పై యుద్ధం చేస్తుంది, అమెరికా సామ్రాజ్యం వాదంను దిక్కరించినందుకె ఇరాన్ పై యుద్ధంఅని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. అమెరికా ప్రపంచ దేశాలపై తన పెత్తనం కోసం యుద్ధాలు చేస్తుంది అన్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న ఆయిల్ నిక్షేపాల కోసం తన ఆయుధాలను ఉపయోగిస్తూ బయభ్రాంతులకు గురి చేస్తు పెత్తనం చాలయిస్తుంది అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ అమెరికా బెదిరింపులకు దాసోహమై లొంగిపోయారు అన్నారు. వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారం కోసం బలమైన పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐపీకేఎంఎస్ సంఘం రాబోయే రోజుల్లో ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది అన్నారు. అకట్టుకున్న కళ ప్రదర్శనలు పట్టణం లో జరిగిన ఎఐపికెఎంఎస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన లో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం, దప్పు నృత్యం, సైడ్ దప్పులు, చప్పట్లు పట్టణ వాసులను ఆకట్టు కున్నాయి. యుద్ధంకు కారకులు అయినా అమెరికా అధ్యక్షులు ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యూ ల వేసాధారణ తో ప్రజల్ని విశేషం గా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, పి రామకృష్ణ టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కిషన్ రమేష్ టి యు సిఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ సహాయ కార్యదర్శి అనీష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్ కోశాధికారి ఎస్ కిషోర్ పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్, జిల్లా నాయకులు శ్రీకాంత్ శ్రీనివాస్ కార్మిక నాయకులు పరమేష్ అంబన్న ప్రసాద్ వేలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి బలం పాడి పశువులే

**-పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి.**

**-పోమాల్ పల్లి లో పశువులకు టీకాలు ప్రారంభించిన సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి.**

రంగారెడ్డి,మార్చి 24(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందులో భాగంగా గ్రామంలో నిదురం నిదురం చెన్నయ్య యాదవ్,సాయి యాదవ్, నిదరం శశి యాదవ్ ల పశువులకు టీకాలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,,, పాడి పశువుల పెంపకంతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, పాడి పశువుల వల్ల కలిగే ప్రధాన ఉపయోగాలను వివరించారు. ఆవులు,గేదెలు వల్ల రైతులకు పాలు, పాల ఉత్పత్తుల ద్వారా నిత్య ఆదాయం లభిస్తుందన్నారు. పశువులకు సోకే గాలికుంటు వ్యాధుల వల్ల పశువుకు జ్వరం రావడం వల్ల పాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని,కావున రైతులు సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంగళగిరి రాఘవేందర్,నిదురం జంగయ్య యాదవ్,రైతులు నిదురం చెన్నయ్య యాదవ్, బావండ్ల రాజేశ్వర్ ముదిరాజ్, పశువైద్య సహాయకులు రాజు, సాభేర్, నిదురం సాయి యాదవ్, నిదరం శశి యాదవ్, నిఖిల్ యాదవ్ ఉన్నారు...



# పాలన ముఖ్యం...ప్రజల సంక్షేమం మా ప్రాధాన్యత







**-6వార్డులో ముమ్మరంగా పనులు.**

**-యువ మహిళా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి పిలుపు.**

రంగారెడ్డి,మార్చి 24(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

పాలన ముఖ్యం...ప్రజల సంక్షేమం మా ప్రాధాన్యత అంటూన్నారు పోమాల్ పల్లి యువ మహిళా సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి పాలకవర్గం. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 98వ రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం యువ మహిళా సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి, పాలకవర్గంతో కలిసి గ్రామంలోని 6వ వార్డులో ఎప్పుడో మూసుకుపోయిన సింగల్ నీటి బోర్ ను మిషన్ ద్వారా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా యువ మహిళా సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ, గ్రామం అభివృద్ధి కావాలంటే ముందు వార్డులలో ఉన్న సమస్యలు పరిష్కారం అయితేనే సాధ్యం అన్నారు. ఇవన్నీ జరగాలంటే వార్డు సభ్యులు సర్పంచ్ కలిసి కృషి చేస్తేనే ఏదైనా సాధ్యం అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు వార్డు సభ్యురాలు నిదురం వరలక్ష్మి రోషయ్య యాదవ్, నిదురం జంగయ్య యాదవ్, చాకలి అనిత కృష్ణయ్య, దాసరి యాదమ్మ నర్సింహా, మహిళా సంఘం సభ్యులు సాయమ్మ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మీసాల సుజాత జగన్, యువ నాయకులు పోలేపోగు శ్రీకాంత్, గ్రామస్తులు పెబ్బే చంద్రయ్య, చాకలి చెన్నకేశవులు, చాకలి శేఖర్, నిదురం శ్రీనివాస్ యాదవ్, రామ్ రాజేందర్ రెడ్డి, భూషమోని శ్రీనివాస్ ముదిరాజ్, బండ అనంతయ్య యాదవ్, భావండ్ల సత్యనారాయణ ముదిరాజ్, చాకలికృష్ణయ్య, పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎం ఆర్ ఎఫ్) చెక్కులను పంపిణీ



కుత్బుల్లాపూర్ /మార్చి /24 (తెలంగాణ పత్రిక):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మందికి మంజూరైన నాలుగు లక్షల యాభై వేల(4,50,000) విలువైన చెక్కులను ఈరోజు షాపూర్ నగర్ లోని నివాసంలో అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న రాజేష్ కుమార్, లావు సప్న, శ్రీలేఖ, ముద్దుల బాబు, మహమ్మద్ హుస్సేన్, మాధవి, చిన్న స్వామి, విశాలాక్షి కి మంజూరైన చెక్కులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎం ఆర్ ఎఫ్) అనేది నిరుపేదలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ సిబ్బందికి అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు